

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 03 మార్చి 2023 పేజీలు : 04


# ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**- రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి**



ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త బ్యూరో**

కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాల్సిందిగా సంబంధిత అధికారులను రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. స్థానిక జెఎన్‌టియులో ఏర్పాటు చేయనున్న కౌంటింగ్ సెంటర్‌ను గురువారం ఎదయం జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్ఓ గాయత్రిదేవిలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్స్‌ల భద్రత, స్ట్రాంగ్ రూమ్ ఎంపిక, ఓట్ల లెక్కింపుకు అవసరమయ్యే గదులు, అక్కడ వసతుల ఏర్పాట్లు, బ్యారికేడింగ్ తదితర అంశాలపై ఆమె అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఎన్నికలకు సంబంధించి మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, షామియాన, బ్యారికేడింగ్, మెష్‌ల ఏర్పాట్లు, వెహికల్ పార్కింగ్‌కు తదితరాలకు సంబంధించిన పనులను ప్రణాళిక బద్దంగా చేపట్టాలన్నారు. ఎన్నికల్లో పట్టభద్రుల నియోజకవర్గం నుంచి 49 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున బ్యాలెట్ పేపర్లు లెక్కించి వేసేందుకు ట్రేలపరిమాణం, కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్లు కూర్చునేందుకు సరిపడా స్థలం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రెవెన్యూ డివిజన్ అధికారి మధుసూధన్, జెఎన్‌టియు ప్రిన్సిపాల్ సుజాత, మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, ఆర్అండ్‌బిఎస్ఈ ఓబుల్‌రెడ్డి, ఈఈ ప్రసాద్‌రెడ్డి, డిఈ బాల కాటమయ్య, నోడల్ అధికారులు, స్థానిక తహశీల్దారు శ్రీధర్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.




**కదిరి టౌన్, మార్చి 2, ప్రభాతవార్త**

**కదిరి పట్టణంలోని యర్రగుంటపల్లి సమీపాన ఉన్న జగనన్న కాలనీ్ల అధికార పార్టీకి చెందిన ఓ కౌన్సిలర్ స్థలాల దందాకు తెరతీసినట్లు సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరుపేదల ఆశను అవకాశంగా తీసుకుని వారిని బురిడీ కొట్టించి భారీ స్థాయిలో డబ్బులు దండుకుంటున్నట్లు ఆరోపణలు గుప్పమంటున్నాయి.**

- నిరుపేదల ఆశను ఆవకాశంగా తీసుకొని డబ్బులు దండుకుంటున్న వైనం
- ఇతని అవినీతి అక్రమాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఓ ప్రజాప్రతినిధి
- సొంత పార్టీలోనే ఇతని అవినీతికి తలలు పట్టుకుంటున్న వైనం

ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే యర్రగుంట్లపల్లి సమీపాన ప్రస్తుతం ఉన్న జగనన్న కాలనీ్ల అప్పటి ఎమ్మెల్యే జొన్నా హయాంలో 1500 మందికి ఆప్రాంతంలో ఇంటి నివేశ స్థలాలను మంజూరు చేసి పట్టాలను ఇచ్చారు. అయితే అప్పుడు అక్కడ ఆ ప్రాంతం అంతగా అభివృద్ధి చెందలేదు. మరీ ముఖ్యంగా ఆ ప్రాంతం మారుమూలది కావడంతో చాలా మంది కేవలం గునాదులు మాత్రమే కట్టుకుని స్థలాలను అలాగే వదిలిపెట్టారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి నిరుపేదల సొంతింటి కళను సాకారం చేస్తూ జగనన్న కాలనీల పేరుతో ఇళ్ల స్థలాలతో పాటు ఇళ్లను కట్టించి నిరుపేదలకు అందచేయాలని ఈ పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. అయితే జొన్నా రామయ్య హయాంలో ఇచ్చిన రెండున్నర సెంటు స్థలాన్ని ప్రస్తుతం జగనన్న కాలనీల్లో ఒక సెంటు మాత్రమే నిరుపేదలకు మంజూరు చేశారు. అయితే చాలామటుకు ఇళ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో ఓ అధికార పార్టీ కౌన్సిలర్ రెవెన్యూ అధికారులను గుట్టలో వేసుకుని కొన్ని ఇంటి పట్టాలను రద్దు చేయించినట్లు తెలిసింది. అంతటితే ఆగకుండా కొంత మందికి వాటిని ఎరగా చూపి భారీ స్థాయిలో దందాకు తెరలేపినట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. గుట్టుచప్పుడు కాకుండా గత నాలుగు నెలలుగా ఈ ఇళ్ల స్థలాల దందాతో నిరుపేదల ఆశలను ఆసరాగా చేసుకుంటూ తన దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నట్లు తెలిసింది. అయితే ఇందులో కొసమెరుపు ఎంటంటే ఎమ్మెల్యే జొన్నా రామయ్య హయాంలో ఇచ్చిన ఇంటి పట్టాల్లో బాగంగా కొంత మంది నిరుపేదలు ఇళ్లు కట్టుకోక పోవడంతో వారి స్థలాలను సదరు కౌన్సిలర్ రద్దు చేయించి కొత్తవారి వద్ద ముడుపులు తీసుకుని వారికి పట్టాను బదలాయించినట్లు తెలిసింది. ఈ బదలాయింపు భాగోతంలో నిరుపేదలైన లబ్ధిదారులు కుయో మ్యమర్రో కుంపటి కాలిందన్న చందాన సదరు కౌన్సిలర్ ఇంటి వద్దకు వెళ్లి శాపనార్థాలు పెట్టగా దాటవేత దోరణి అవలంబించి రెవెన్యూ అధికారులపైకి నెట్టివేసినట్లు తెలిసింది. ఈ అవినీతి తంతు ఈ నోటా ఆనోటా ప్రాకి ఓ అధినేత వద్దకు వెళ్లి ఇతనికి భారీ స్థాయిలో చివాట్లు పెట్టడం జరిగిందని సర్వత్రా పట్టణవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఇతని అవినీతి అక్రమాలు శృతిమించి రాగానపడ్డంతో సొంత పార్టీ నేతలే తలలు పట్టుకుంటున్నారు.




# క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయండి

**- ఉమ్మడి మధన్‌కు సూచించిన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**

**- గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించిన యువజన విభాగం జిల్లా అధ్యక్షులు**



ఎమ్మెల్యే అనంతను గజమాతో సత్కరిస్తున్న ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి

**అనంతపురం సిటీ, మార్చి 2 ప్రభాతవార్త**

క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి 2024 ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డికి సూచించారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా నియమితులైనందుకు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి గురువారం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని గజమాలతో సత్కరించారు. పెద్ద ఎత్తున పార్టీ నేతలు, అభిమానులతో ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా యువజన విభాగాన్ని బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో పార్టీ విజయంలో యువత కీలకంగా పని చేసేలా చూడాలని ఆయనకు ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి మాట్లాడు తూ.. తనపై నమ్మకం ఉంచి యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా నియమించేందుకు కృషి చేసిన అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డితోపాటు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి, జిల్లా మంత్రి ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా జిల్లాలోని అందని ప్రజా ప్రతినిధుల సహకారంతో రానున్న ఎన్నికల్లో అన్ని స్థానాలలోనూ వైసిపి గెలుపే లక్ష్యంగా యువతతో కలిసి పని చేస్తానన్నారు. తన రాజకీయ ఎదుగుదలలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అ ందిస్తున్న సహకారాన్ని మరువలేనిదని గుర్తుచేశారు. అనంతపుర నగరంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమంతోపాటు నగరానికి ప్రత్యేక తహశీల్దారు కార్యాలయం ఏర్పాటులో ఎమ్మెల్యే కృషి మరువలేనిదన్నారు. నూతన తహశీల్దారు కార్యాలయం ఏర్పాటు వల్ల నియోజకవర్గంలోని గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతు ందన్నారు. కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, మైనార్టీ విభాగం మహిళా విభాగం, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, శ్రీదేవి, కొర్రపాడు హుస్సేన్ పీరా, మహిళా విభాగపునగర అధ్యక్షురాలు కృష్ణవేణి, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గౌస్‌బేగ్, ఎంపిటిసి నాగేంద్ర, వైసీపీ నేతలు బి.మధన్‌మోహన్‌రెడ్డి, దేవాంగం రామయ్య, రామసుబ్బారెడ్డి, ఓబులేసు, అబ్దుల్ వాకబ్, సుబ్బారెడ్డి, బాబావలి, మాబూ, యువరాజ్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టండి

**- మండల సమావేశాలకు అధికారులు హాజరయ్యేలా ఆదేశాలు ఇవ్వండి - స్థాయి సంఘం సమావేశంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ**



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం సిటీ, మార్చి 2 ప్రభాతవార్త**

జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన పలు స్థాయి సంఘాల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. జిల్లాలో జడ్పి టీసీలకు కేటాయించిన పనులు పూర్తయ్యే వాటికి రికార్డులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదే విధంగా ఇప్పటి వరకు ప్రారంభించని పనులు వేరే మండలాలకు బదలాయించేలా చూడాలని సూచించారు. అదే విధంగా నాడునేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయించిన కొన్ని చోట్ల పనులు మంజూరు కాలేదని, ఆయా పనులు పూర్తి అయ్యేలా ప్రారంభించాలని సూచించారు. దీంతోపాటు పాఠశాలల అభివృద్ధి అంచనాల సమయంలో అదనపు గదులు ఎక్కువ కావాలని సూచించిన ఉపాధ్యాయులు పనులు మంజూరు అయ్యాక అవసరం లేదని చెబుతుండటం సరికాదన్నారు. భవిష్యత్తులో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే వాటిని దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు మంజూరు అయిన పనులను ప్రారంభించేలా చూడాలని సూచించారు. బుక్కరాయ సముద్రంలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉదయపు హాజరు వేసి వెళ్లిపోయి తిరిగి సాయంత్రం వచ్చి హాజరు వేస్తున్నారని పాఠశాలలో ఉండడమే లేదని

మిగతా 4లో...

# నారా లోకేష్‌ను కలిసిన ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



**అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త బ్యూరో**

32 రోజులుగా యువగళం పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్ టిడిపి సీనియర్‌నేత ఉరవకొండ శాసనసభ్యులు పయ్యావుల కేశవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. పాదయాత్రకు సంఘీభావంతెలిపారు. 32 రోజులుగా ప్రజల్లో ఉంటూ నియంత పాలనపై చేస్తున్న పోరాటం, ప్రజా సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషి అభినందించారు.

# లోకేష్ పాదయాత్రతో రాష్ట్రానికి టిడిపి నుంచి కొత్త నాయకత్వం

**- ప్రజలతో మమేకమైతేనే లోకేష్ మంచి నాయకుడిగా రాటు దేలుతాడు - లోకేష్ పాదయాత్రతో టిడిపిలో సరికొత్త జోష్ తయారైంది - పొత్తులు లేకుండా ఎన్నికల్లో ఇంత వరకు ఏ పార్టీ పోటీ చేయలేదు - ఉమ్మడి జిల్లాల టిడిపి నాయకులు, కార్యకర్తల సమావేంలో మాజీ మంత్రి, లోకేష్ యువగళం పాదయాత్ర జోనల్ ఇన్‌చార్జ్ అమర్‌నాథ్‌రెడ్డి**



మాట్లాడుతున్న మాజీ మంత్రి లోకేష్ యువగళం పాదయాత్ర జోనల్ ఇన్‌చార్జ్ అమర్‌నాథ్‌రెడ్డి



హాజరైన ఉమ్మడి జిల్లాల మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, టిడిపి అధినాయకులు



సమావేశానికి హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలు

**కదిరి, మార్చి 2 ప్రభాతవార్త**

లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో రాష్ట్రానికి టిడిపి నుంచి కొత్త నాయకత్వం వచ్చిందని లోకేష్ పాదయాత్రతో రాష్ట్రంలో యువ తరానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులకు కొత్త జోష్ వచ్చిందని మాజీ మంత్రి, లోకేష్ యువగళం పాదయాత్ర జోనల్ ఇన్‌చార్జ్ అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా గురువారం స్థానిక పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర ఈ నెల 17వ తేదిన కదిరి నియోజకవర్గానికి చేరుకుంటున్న సందర్భంలోను, ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలోనూ ఉమ్మడి జిల్లాల టిడిపి మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, టిడిపి అధినాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం కదిరి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందిక ుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, జిల్లా అధ్యక్షులు బికె.పార్థ సారధి, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, ధర్మవరం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి, మాజీ ఎమ్మెల్యే ఈరన్న, మాజీ హుడా చర్మన్ అంబికా అంబికా లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమర్ నాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ చేపట్టిన పాద యాత్ర దాదాపు 500 కిలోమీటర్లు పూర్తి అయిందని, ఇంకా చిత్తూరులోనే పాద యాత్ర కొనసాగుతోందన్నారు. లోకేష్‌చేపట్టిన 30 రోజుల పాద యాత్ర లో వస్తున్న ప్రజాధరణ, టిడిపికి వస్తున్న స్పందనను జీర్ణించు కోలేని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తూ పాద యాత్రకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారన్నారు. ఇప్పటికి 9 కేసులు బనా యించి లోకేష్ పాదయాత్రకు తీవ్ర అవరోధాన్ని కలిగించిన రాజీలేని పోరా టం చేస్తూ లోకేష్ ముందుకు వెళ్తున్నారన్నారు. ప్రజలతో మమేకమై వారికి కొండంత అండగా నిలిచి ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఘనత టిడిపికే దక్కిందన్నారు. ప్రస్తుతం నాలుగున్నర సంవత్స రాల కాలం లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు వనగూర్చింది ఏదీ లేదని, అన్ని వర్గాలను నట్టేట ముంచి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. పొత్తు లు లేకుండా 175 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంటామని, అట్ట హాసం గా, ఆర్భాటంగా ప్రకటనలను గుప్పిస్తున్న ముఖ్యమంత్రికి ప్రజా కురుక్షేత్ర ంలో పరాభవం తప్పదన్నారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్, రాజశేఖర్‌రెడ్డి వంటి మహా మహులే పొత్తులు పెట్టుకుని విజయం సాధించారన్న సంగతి జగన్ గుర్తెరిగి మసులు కోవాలన్నారు. ఇప్పటికే వైసిపి ఎమ్మెల్యేలు, 12 మంది ఎంపిలు టిడిపిలోకి రావడానికి సిద్దంగా ఉన్నారని, ప్రస్తుతం వారిని కాపాడు కుని 175 స్థానాలను గెలవాలని సవాల్ విసిచారు. కదిరిలో ఇటీవల టిడిపి ఇన్‌చార్జ్ కంది కుంట వెంకటప్రాసద్, రాష్ట్ర మహిళా నాయకురాలు పర్వీన్ బాను, టిడిపి నాయకులు, కార్యకర్తలు చేసిన పోరాట స్పూర్తి వెలకట్ట లేనిద న్నారు. ప్రతి ఒక్కరూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పట్టువదలని విక్రమా ర్కుల్లా కష్టపడి విజయబావుటా ఎగరవేయాలనిఆయన పిలుపునిచ్చారు.

# ఎన్నికల సమయం ఆసన్నమైంది

**- గెలుపే లక్ష్యంగా పని చేయాలి**

**- ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి**

**- పిలుపునిచ్చిన ఎమ్మెల్యే సిద్దారెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**కదిరి, మార్చి 2 ప్రభాతవార్త**

ఎమ్మెల్సీ ఎన్నికల సమయం దగ్గర పడిందని, కేవలం 10 రోజులు మాత్రమే సమయం మిగిలిందని, వైసీపీ నాయకులు, కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పని చేయాలని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి, మాజీ మంత్రి మాలగుండ్ల శంకర్‌నారాయణ, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, నూతన ఎమ్మెల్సీ మంగమ్మ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అబ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి రామచంద్రారెడ్డిలు తెలిపారు. ఇందులో భాగంగా గురువారం కదిరి పట్టణంలోని దత్త గార్డెన్‌లో కదిరి నియోజకవర్గ వైకాపా శ్రేణులతో ఎమ్మెల్యే అధ్యక్షతన పశ్చిమ రాయలసీమ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కదిరి నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర జానపద అకాడమి చైర్మన్ కొండవీటి నాగభూషణంతోపాటు వాల్మీకి అనిల్‌కుమార్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్దారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైకాపా తరుపున ఎమ్మెల్సీ అభ్యర్థులుగా బలపర్చిన వారిని ప్రతి ఒక్కరూ కషి చేసి గెలిపించాలన్నారు. ఈ ఎన్నికలు ప్రీ ఫైనల్ లాంటివని, ఎమ్మెల్సీ ఎన్నికలు కేవలం 10 రోజులు మాత్రమే ఉందన్న విషయం గమనించాలన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో కేవలం 50 నుంచి 60 ఓట్లు మున్సిపాలిటీలో

మిగతా 4లో...

# నిర్దేశిత లక్ష్యం మేరకు వేగవంతంగా పనులు చేపడుతున్నాం




వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జెసి,డిఆర్‌ఓలు

**శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 02, ప్రభాతవార్త ప్రతినిధి**

శ్రీసత్యసాయి జిల్లాలో రీసర్వే, జాతీయరహదారు భూసేకరణ, హౌసింగ్ ఇళ్ళ నిర్మాణాలు తదితర పనులను నిర్దేశిత లక్ష్యం మేరకు వేగవంతంగా చేపడుతున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా.జవహార్ రెడ్డికి వివరించారు. గురువారం అమరావతి నుండి హౌసింగ్, ఇంటిపట్టాలు, ఇళ్ళనిర్మాణం, రీ సర్వే, జాతీయ రహదారులకు భూసేకరణ, స్పందన గ్రీవెన్స్‌లు, వ్యవసాయ అనుబంధ శాఖలు, పంచాయతీరాజ్ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి డా.జవహార్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానం ద్వారా సమీక్షించారు. ఈ మేరకు పుట్టపర్తి కలెక్టరేట్ నుండి జిల్లాకలెక్టర్ బసంత్‌కుమార్, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియలో భాగంగా మరో 15 రోజుల్లోగా సేకరించిన 300 నుండి 350 హెక్టార్ల భూమిని ప్రభుత్వానికి అందించడం జరుగుతుందన్నారు. భూ సేకరణలో భాగంగా భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులకు న్యాయపరమైన పరిహారం అందించేలాచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ, జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేస్తున్నామన్నారు. రీసర్వేలో జిల్లాలో రెండు రకాల సమస్యలు వస్తున్నాయని, వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రీ సర్వేలో మొబైల్ మెజిస్ట్రేట్‌లను ఏర్పాటు చేసి రైతుల నుండి వచ్చిన అప్పిల్స్‌ను పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు. రీ సర్వే సకాలంలో పూర్తి చేసేలా చర్యలు చేపడతామన్నారు.

02ATP27_02ATP27.qxd 02-03-2023 PM 10:37 Page 1



## కెజిబివి విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ


విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందచేసిన దృశ్యం

**లేపాక్షి, మార్చి 2 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన లేపాక్షి కెజిబివి పాఠశాలలోని విద్యార్థినిలకు పుట్టపర్తి రవి శ్రీసత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం చదువుతున్న 90 మంది విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందచేయాలన్న సంకల్పంతో గురువారం కెజిబివి పాఠశాలలో వాటిని పంపిణీ చేశారు. ఈ కార్య క్రమం ప్రిన్సిపాల్ నీలిమ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిలు ఇష్టంగా చదివి మంచి ఆశయాలతో ముందుకు సాగాలన్నారు. అదేవిధంగా కరెంట్ సమస్య తీవ్రంగా వుండడంతో త్వరలో పాఠశాలకు ఇన్వర్టర్ అందచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో షాకీర్, షామీర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

**లేపాక్షి, మార్చి 2 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యం అపహాస్యం పాలుచేసి జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టిన కదిరి అర్బన్ సిఐ తమ్మిశెట్టి మధుపై తగిన చర్యలు తీసుకోవాలని లేపాక్షిలో జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కదిరి పట్టణంలో గత నాలుగు రోజుల క్రితం తెలుగుదేశంపార్టీ ఆందోళన కార్యక్రమం చేస్తున్న సమయంలో అక్కడకు మీడియా ప్రతినిధులు వెళ్లి కవర్ చేస్తుండగా పోలీసులు దురుసుగా ప్రవరించడమే కాకుండా మీడియా ప్రతినిధుల సెల్‌ఫోన్లు లాక్కుని పాత్రికేయులపై దురుసుగా ప్రవర్తించిన సిఐ మధుపై చర్యలు తీసుకోవాలన్నారు. కదిరి పట్టణంలో నలుగురు పాత్రికేయులపై సిఐ మధు అక్రమంగా కేసులు బనాయించారని పాత్రియులకు రక్షణ కల్పించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గోవర్ధన్, సుబ్బరాయుడు, ఆనందప్ప, సందీప్, ప్రభాకర్‌రెడ్డి, శషాంక్, అశోక్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల నుంచి శాస్త్ర వేత్తలు తయారు కావాలి - ఏపిటిఎఫ్ నేతలు


మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న ఏపిటిఎఫ్ నేతలు

**శెట్టూరు, మార్చి 2 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ విద్య ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేయడమే కాకుండా ఉపాధ్యాయులలో విద్యాస్ఫూర్తిని నింపడానికి కళ్యాణదుర్గం జనరల్ స్థాయిలో ఆటల పోటీల నిర్వహణ విద్యార్థులలో పరీక్షల పోటీతత్వం నిలకలపడానికి ఎన్‌ఎంఎంఎస్ మాదిరి పరీక్ష నిర్వహణ మెటీరియల్ పంపిణీ, ఉపాధ్యాయులలో విద్యార్థులలో వైజ్ఞానిక ప్రదర్శనల ప్రోత్సాహకంగా రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో మూడు సార్లు కంటిన్యూగా హ్యాట్రిక్ సాధించి శెట్టూరు మండల పేరును రాష్ట్రస్థాయిలో వన్నె తెచ్చిన ములకలేడు ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు సూరిబాబుకి శెట్టూరు మండలం ఏపిటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు రాధిక, భావన, స్నేహలతలకు బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల వెంకటేష్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోనే విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకుని శాస్త్ర వేత్తలు తయారు కావాలని జీవితంలో సైన్స్ ప్రాముఖ్యత ఎంతగానోఉందని దానిపట్ల అభివృద్ధినిపెంచుకుని భారతదేశంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేదీప్య మానంగా వెలిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి దాసరి మురళీ, జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు ఎపిటిఎఫ్ జిల్లా ప్రత్యేక ఆహ్వానితులు, ఈ సత్యనారాయణ ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్, సీనియర్ నాయకులు నాగరాజు, టెక్నికల్ టీం మెంబర్ మోహన్, నాయకులు షంషీర్, రాజ్‌కుమార్, మారెన్న, వన్నూరుస్వామి, మహేంద్ర పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిభిరంకు అనూహ్య స్పందన


కంటి పరిక్షలు చేస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం మార్చి 02 ప్రభాతవార్త, :** మండలంలోని యంపియూపి పాఠశాలయందు శాంతిరాం కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో సర్పంచ్ పూజ అధ్యక్షతన ఛేంజ్‌ఫర్ సొసైటీ టీం అధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి వైద్యశిభిరంకు ప్రజలనుండి అనూహ్య స్పందన వచ్చింది ప్రజలకు గుండెజబ్బులు కంటి సమస్యలు వంటివాటిని పరీక్షి ంచి అవసరమైన వైద్యంఅందించారు అనంతరం కంటి అపరేషన్ అవసరమైన వారిని నద్యాలా తీసుకెళ్ళి కంటి అపరేషన్ ఉచితంగా నిర్వహించనున్నట్టు టీం తెలిపారు. ముఖ్య అధిదిగా హాజరైన వేపులపర్తి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో మరింత ముందుకు సాగి పేదప్రజలకు ఉచితవైద్యం అందించాలని టీంను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యం మల్లికార్జున, టీం సభ్యులు చన్నమల్ల, జబివుల్లా, నాగేంద్రా పాల్గొన్నారు.

## గాలికుంటు టీకాలు వేస్తున్న పశువైధ్యాధికారి సూర్యనారాయణరెడ్డి


పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం మార్చి 02 ప్రభాతవార్త, :** మండలంలోని వేపులపర్తి, ఎరడికెర, మామడూరు, వెస్ట కోడిపల్లి, గొల్లలదొడ్డి, గుండిగానిపల్లి, రాయలప్ప దొడ్డి గ్రామాల్లో 31వ రౌండు గాలింటువ్యాది నివారణ చర్యల్లో భాగంగా పశువైద్యాధికారి సూర్యనారాయణరెడ్డి పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంకు వేపులపర్తి గ్రామంలో డాక్టర్ బి నాంఛారయ్య అసిస్టెంట్ డైరెక్టర్ ముఖ్యఅతిదిగా హాజరై పాడి పశువుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు వివరించారు. ఈ నెల 01 నుండి 31 వరకు గాలికుంటు వ్యాది టీకాలను వేసే కార్యక్రమంను నిర్వహిస్తామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గురువారం గాలికుంటు వ్యాది టీకాలను సుమారు 850 పశువులకు వేసినట్టు తెలిపారు.

## భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి ప్రథమ ఓటువేసి అశీర్వదించండి


ఎంయల్‌సి ప్రచారం చేస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం మార్చి 02 ప్రభాతవార్త, :** యంయల్‌సి ఎన్నికల ప్రచారంలో బాంగంగా కళ్యాణదుర్గం మాజీ ఎంయల్ఎ ఉన్నం హనుమంతరాయచౌదరి అదేశాలమేరకు తెదేపా మాజీ మండలకన్వీనర్ విరుపాక్షిరెడ్డి అధ్వర్యంలో భైరసముద్రం గ్రామంలో తెదేపా భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి గెలుపే లక్ష్యంగా మనమందరం ముందుకు సాగాలని కార్యకర్తలకు సూచించారు. ఉపాధ్యాయులు, పట్టబద్రుల దగ్గరికి వెళ్ళి తెదేపా యంయల్‌సి అభ్యర్తి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి ప్రథమ ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించి గత ప్రభుత్వం హయాంలో ఉద్యోగస్తులకు సకాలంలో జీతాలు అందిచేవాలళ్ళని ఈ ప్రభుత్వం జీతాలు ఇవ్వలేని పరిస్థితిని తెచ్చిపెట్టిందని అన్నారు ప్రతి ఒక్కరు తెదేపా గెలుపుకు ఓటు వేసి అశీర్వదించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దృశ్యం

**డి.హిరేహాళ్ మార్చి 2 ప్రభాతవార్త :** ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన ఘటన డి.హిరేహాళ్ మండలంలో గురువారం చోటుచేసుకుంది. డి.హిరేహాళ్ మండలం బాదనహాళ్ చిన్నహగరి వంతెన సమీపంలో ఈ సంఘటన జరిగింది. డి.హిరేహాళ్ ఎస్.ఐ.రామకృష్ణారెడ్డి వివరాల మేరకు మండల పరిధిలోని మురడి గ్రామానికి చెందిన కొల్లారప్ప (40), సరహద్దున చిత్రదుర్గ జిల్లా, మలకాల్మూరు తాలూకా మాసనహళ్ళి గ్రామానికి చెందిన రమేష్ (42) ఈ ఘటనలో అక్కడికక్కడే మృతిచెందినట్లు ఆయన చెప్పారు. బళ్ళారి వైపు నుండి మోటార్‌సైకిల్‌పై స్వగ్రామాలకు వెళ్తున్న వీరిని రాయదుర్గం వైపు నుండి బళ్ళారి వెళ్తున్న గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఈ ప్రమాదం సంభవించిందని ఎస్.ఐ.తెలిపారు. గుర్తు తెలియని వాహనంను గుర్తించే ప్రయత్నాలు ప్రారంభించినట్లు ఎస్.ఐ. చెప్పారు. రాయదుర్గం నుండి బళ్ళారి ప్రధాన రహదారి పక్కనే ఉన్న మామిడి తోట సరిహద్దులకు నిప్పంటు కోవడంతో కమ్ముకున్న దట్టమైన పొగవల్ల మోటారుసైకిల్‌పై వెళ్తున్న వారికి రహదారి సక్రమంగా కనపడక పోవడంతోనే ఈ ప్రమాదం జరిగి ఉంటుందని సంఘటనను చూడడానికి వచ్చిన బాదనహాళ్, కాదలూరు, పి.హడగలి, కల్యం తదితరగ్రామాల ప్రజలు చర్చించుకున్నారు.

## భూమిరెడ్డికి ఓటేద్దాం.. బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం

### - టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి


ఓటును అభ్యర్థిస్తున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి

**కళ్యాణదుర్గం టౌన్, మార్చి 2 ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హణుమంతరాయ చౌదరి కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగుల పట్ల జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి రామ్‌గోపాల్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ ఆర్‌జి శివశంకర్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, పట్టణ అధ్యక్షులు శర్మాస్, మాజీ జడ్పిటిసి కొల్లాపురప్ప, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందరాజులు, మల్లిపల్లి నారాయణ, షామీర్, గద్దం రామాంజినేయులు, సునీల్, మునీర్‌ఖాన్, గోపాల్, మణి, తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి గుద్దిళ్ల హరి, ప్రిన్సిపాల్ ఇదాయతుల్లా, ఏఓ గోవిందు పాల్గొన్నారు.

## టిడిపి ఇన్‌చార్జ్ వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**శెట్టూరు, మార్చి 2 ప్రభాతవార్త :** మండలంలోని లక్ష్మంపల్లి గ్రామ పంచాయితీ మండల కన్వీనర్ వైస్ ఎంపిపి సర్పంచు, ముఖ్య నాయకులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. ఎర్రబోరేపల్లిగ్రామంలో బుధవారం రోజు కళ్యాణదుర్గం టిడిపి ఇన్‌చార్జ్ ఉమామహేశ్వరనాయుడు, అందురాలికి తన సొంత డబ్బుని తన అనుచర వర్గంతో ఆమెకు అందజేయడం జరిగింది. కానీ అంతటితో ఆగకుండా ఆమెకు వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం పింఛన్ నిలిపివేసిందని దానిని గ్రహించిన మేము ఆమెకు ప్రభుత్వం ఏర్పాటు చేసేంత వరకు మేము అందజేస్తామని సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేయడం జరిగింది. వీటిపై స్పందించిన కన్వీనర్ మాట్లాడుతూ.. బాధితురాలికి వైఎస్ఆర్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత కూడా పింఛను వస్తోంది. అవినీతికి తావు లేకుండా ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారు. అందులో భాగంగా పింఛన్‌దారులకు ఆధార్ అనుసంధానం చేసి, వికలాంగులు అయినట్టు అయితే వారికి సదరం ద్వారా డాక్టర్ చేత గుర్తింపు పత్రం జత చేసి స్థానిక సచివాలయంలో అందజేయాలి, అప్పుడు వారు వికలాంగుల పెన్షన్‌కి అర్హులు అవుతారని, ఇలా చేస్తే వారు ఎక్కడున్నా సరే ఆంధ్రప్రదేశ్‌లో వాళ్లకి త్రినెల ఒకటవ తేది పింఛన్ సొమ్మును స్థానిక వాలెంటీర్లు అందజేయడం జరుగుతుంది. కానీ అక్కడ జరిగిన వాస్తవం ఏమిటంటే అందురాలు అయినటువంటి ఆమెకు సదరం, సర్టిఫికెట్ లేదు, అలాంటప్పుడు ఆన్‌లైన్లఓ ఆమెకు వికలాంగుల జాబితాలో ఆమె పేరు తొలగిపోతుంది. పింఛన్‌నిలిపివేస్తారు. సదరు లబ్ధిదారులు సదరు క్యాంపుకు వెళ్లి సదరం సర్టిఫికెట్ తెచ్చి గ్రామ పంచాయితీలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేపిస్తే మరల వాళ్ల పింఛన్ తీసుకోవడానికి అర్హులు అవుతారు. దీనిని గ్రహించక టీడీపి ఇన్‌చార్జ్ నా నా రాద్ధాంతం చేస్తున్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ఇలాంటి చిల్లర రాజకీయాలు చేయకుండా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వై.శివన్న యాదవ్, మండల వైఎస్ఆర్‌సిపి యూత్ అధ్యక్షులు, ముత్యాలు, డీలర్ వెంకటరమణ, శ్రీనివాసులురెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ ఇమామ్ వలి, వార్డు మెంబర్ వన్నూరుస్వామి, నాయకులు సింగరి వన్నురస్వామి, రామలింగారెడ్డి, ఆంజినేయులు, మహేష్, ఎపి వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రిచ్ మాన్ శిల్క్‌లో పనిచేసిన కార్మికులకు సెటిల్మెంట్, పిఎఫ్ డబ్బులు చెల్లించాలి


నిరసన తెలుపుతున్న దృశ్యం

**చిలమత్తూరు, మార్చి 2 ప్రభాతవార్త** మండలంలోని కొడికొండ చెక్‌పోస్టు వద్ద వున్న రిచ్ మాన్ శిల్క్ పరిశ్రమలో పనిచేసిన కార్మికులకు సెటిల్మెంట్, పిఎఫ్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ పరిశ్రమ ముందు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఫిరంగి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులకు అన్యాయంగా ఒక్కొక్క కార్మికునికి లక్ష రూపాయలతో కొంత మందికి అసలే ఇవ్వకుండా పిఎఫ్ డబ్బులు 40 లక్షల వరకు చెల్లించకుండా తీవ్రంగా యాజమాన్యం నిర్లక్ష్యంగ వ్యవహరిస్తూ లాకౌట్ చేసి కార్మికులను రోడ్డు పాలు చేసి ఆ పరిశ్రమ ఇతరులకు ఇచ్చి నడుపుతున్న పరిస్థితి ఏర్పడింది యాజమాన్యం అందరికి న్యాయంగా సెటిల్మెంట్ చేయాలని పిఎఫ్ డబ్బులు జమ చేయాలని లేని యెడల కార్మికులందరికి న్యాయం చేసేంతవరకు పరిశ్రమలో పనులు అడ్డుకుంటామని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రవీణ్‌కుమార్, రామచంద్ర, కార్మికులు శ్రీనివాసులు, శ్రీరాములు, నంజుండప్ప, రామాంజినేయులు, అశ్వత్థనారాయణ, నాగరాజు, చంద్రశేఖర్‌రెడ్డి, సెల్వరాజు, వెంకటేశులు, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 9న ఉరవకొండ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

### -మండల అభివృద్ధి అధికారి పి.చంద్రమౌళి

**ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త :** ఉరవకొండ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 9వ తేదీన గురువారం ఉదయం 9.30 గంటలకు కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ అధ్యక్షతన జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి జిల్లా ప్రదేశిక సభ్యులు, మండల ప్రాదేశిక సభ్యులు, సర్పంచులు, అన్ని శాఖల మండలస్థాయి అధికారులు, శాశ్వత ఆహ్వానితులు, గౌరవ సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలని కోరారు. మండలస్థాయి అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను కార్యాలయంలో అందించాలని కోరారు. సమావేశంలో రెవిన్యూ పౌర సరఫరాలు, తాగునీటి సమస్య, ప్రాథమిక విద్య, విద్యుత్, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం, సూక్ష్మనీటి పారుదల, ఏపీయంఐపీ, గృహ నిర్మాణం, ఏపీఎస్ఆర్‌టీసీ, స్త్రీ, శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ పనులు, యం.జి. ఎన్ఆర్ఈజీఎస్, హార్టికల్చర్, పశు సంవర్థక, చిన్ననీటి పారుదల, వైఎస్ఆర్ క్రాంతి పథం, రోడ్లు, భవనాలు, వాటర్ షెడ్స్, ఎక్సైజ్‌శాఖలతో అధ్యక్షుల అనుమతిలో మరిన్ని అంశాలపై చర్చించడం జరుగుతుందని ఎంపీడీఓ వివరించారు.

## రైతులు ఆర్బీకేల్లో పప్పుశెనగను విక్రయించుకోండి

### -వ్యవసాయశాఖ ఉరవకొండ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మజ


విలేఖరులతో మాట్లాడుతున్న ఏడీఏ పద్మజ

**ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త :** రైతులు తాము పండించిన పప్పుశెనగ పంటను రైతు భరోసా కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని వ్యవసాయశాఖ ఉరవకొండ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మజ కోరారు. గురువారం ఏడీఏ విలేఖరులతో మాట్లాడుతూ రైతులు పండించిన పప్పుశెనగకు ప్రభుత్వం 2022-23 సంవత్సరానికి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు 5,335 రూపాయలుగా నిర్ణయించిందన్నారు. ప్రభుత్వం ఏపీ మార్క్‌ఫెడ్‌ను నోడల్ ఏజెన్సీగా నియమించి ఆర్‌బీకేల్లో నియమించిన పీఏసీఎస్, డీసీయంఎస్ కొనగోలు ఏజెన్సీల ద్వారా కొనగోళ్లు నిర్వహిస్తోందన్నారు. పంట విక్రయాల కోసం ఇప్పటివరకు డివిజన్‌లోని 4 మండలాల్లో 406 మంది రైతులు 2,287 ఎకరాల్లో పండించిన దాదాపు 1413.5 క్వింటాళ్ల పప్పుశెనగను విక్రయించడానికి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. ఇందులో విడపనకల్లు మండలంలో 123 మంది రైతులు 600 ఎకరాల్లో పండించిన దాదాపు 371 క్వింటాళ్లు, గుంతకల్లు మండలంలో నలుగురు రైతులు 16 ఎకరాల్లో పండించిన దాదాపు 7.5 క్వింటాళ్లు, వజ్రకరూరు మండలంలో 239 మంది రైతులు 1,386 ఎకరాల్లో పండించిన దాదాపు 859 క్వింటాళ్లు, ఉరవకొండ మండలంలో 40 మంది రైతులు 285 ఎకరాల్లో పండించిన దాదాపు 176 క్వింటాళ్ల పంటను విక్రయించనున్నారని ఏడీఏ వివరించారు.

## 5న ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం

### -ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.క్రిష్టప్ప

**ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు కర్నూల్‌కు చెందిన సుశీల నేత్రాలయ, సాయి ఎడ్యుకేషనల్ సొసైటీచే ఈనెల 5వ తేదీన ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందని ఆ సంఘం అధ్యక్షులు కె.క్రిష్టప్ప గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ వెనుకగల రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాన్నం 3 గంటల వరకు కంటి వైద్య శిబిరం కొనసాగుతుందని శుక్లం ఆపరేషన్లకై ఎంపికైన వారిని అదేరోజు ఆసుపత్రికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. శిబిరంలో ఎంప్లాయిస్ హెల్త్‌కార్డు, జర్నలిస్టు హెల్త్ కార్డు, డా॥వై.యస్.ఆర్ ఆరోగ్య శ్రీ కార్డు ద్వారా శుక్లం ఆపరేషన్లు ఉచితంగా చేయబడుతాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జిల్లాస్థాయి షటిల్ టోర్నీ విజేత శ్రీకర్, సంజయ్ జట్టు

### -అట్టహాసంగా జరిగిన బహుమతుల ప్రధానోత్సవం

### -ముఖ్య అతిథిగా హాజరైన సీఐ, ఎస్ఐ

**ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త :** ఉరవకొండ గవిమఠం శ్రీ చంద్రమౌళీశ్వరుని బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీ కరిబసవస్వామి రిక్రియేషన్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి షటిల్ టోర్నమెంట్‌లో శ్రీకర్, సంజయ్ జట్టు విజేతగా నిలిచింది. గురువారం క్లబ్ ఆవరణంలో అట్టహాసంగా జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి రూరల్ సీఐ బి.శేఖర్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విన్నర్స్ జట్టు శ్రీకర్, సంజయ్‌లకు 10,116 రూపాయల నగదును అందించారు. రన్నర్స్‌గా నిలిచిన శ్రీకాంత్, రాహుల్ జట్టుకు 8,116 రూపాయల నగదు, ఉత్తమ క్రీడాకారుడు కె.విష్ణుకు 1,000 రూపాయలు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. సీఐ బి.శేఖర్ మాట్లాడుతూ క్రీడలు స్నేహసంబంధాలు మెరుగుపడి, పోటీ తత్వం పెరిగి అనుకున్నది సాధించాలన్న ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు రేగటి నాగరాజు, కార్యదర్శి వి.శివప్ప, సహ కార్యదర్శి ఇర్షాద్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎ.రఘు, రవి, శ్రీరాములు, చంద్రశేఖర్, సాగర్, క్లబ్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం యాత్రకు ఆర్టీసీ ఆన్‌లైన్ టికెట్‌తోపాటు దర్శనం టికెట్టు పొందవచ్చు

### -ఉరవకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ బాలాజీదయాల్

**ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనమునకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ ఆన్‌లైన్ రిజర్వేషన్ టికెట్టుతోపాటు దర్శన టిటెట్టును పొందే అవకాశం కల్పించడం జరిగిందని ఉరవకొండ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ బాలాజీ దయాల్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఉరవకొండ డిపో నుండి ఈనెల 6వ తేదీ సోమవారం తిరువణ్ణమలై (గిరి ప్రదక్షిణం) వెళ్లే వారికోసం సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. టికెట్ ధర వెళ్లి రావడానికి పెద్దలకు 1,570 రూపాయలు, పిల్లలకు 800 రూపాయలుగా నిర్ణయించడంజరిగిందన్నారు. ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆన్‌లైన్ రిజర్వేషన్ టికెట్టు పొందాలని కోరారు. ఇతర వివరాలకు డిపో మేనేజర్ సెల్ నంబర్ 99592 25861, ట్రాఫిక్ సూపరింటెండెంట్ సెల్ నంబర్ 73828 61075కు సంప్రదించాలని డీయం సూచించారు.

## పట్టభద్రులారా యువగళాన్ని మండలిలో వినిపిద్దాం

### -భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిని గెలిపించాలని టిడిపి ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**గోరంట్ల, మార్చి 2 ప్రభాతవార్త :** శ్రీసత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె పార్థసారథి ఆదేశాల మేరకు గోరంట్ల మండల కేంద్రంలోని పలువురు పట్టభద్రులు కలిసి పశ్చిమరాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి తరుపున పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి పట్టభద్రులు, నిరుద్యోగులు, ప్రైవేటు ఉద్యోగుల సమస్యలను శాసనమండలిలో వినిపించే విధంగా చేయాలని పట్టభద్రుల ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల కన్వీనర్ సోమశేఖర్, బిసి సెల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు కురుమల జయరాం, మైనార్టీ పార్లమెంట్ కార్యదర్శి అజంతుల్లా, బిసి సెల్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గిరిధర్‌గౌడ్, బిసి సెల్ పార్లమెంట్ కార్యదర్శి బీరే వేణుగోపాల్, టిఎన్‌టియుసి కార్యదర్శి ఇటికల శీన, ఉమర్‌ఖాన్, బొబ్బిలి రామ్మోహన్, కసిరెడ్డిపల్లి శంకర, తదితరులు పాల్గొన్నారు.

## కెఎస్ఆర్‌టిసి డ్రైవర్, కండెక్టర్‌ల నిర్లక్ష్యానికి క్షతగాత్రురాలైన ఓ ప్రయాణీకురాలు...

### - పోలీస్ కేసు వద్దు వైద్య శస్త్ర చికిత్సల పైకం చెల్లించాలని క్షతగాత్రురాలి బంధువులు... -ససేమిరంటూ కేవలం రూ.10వేలు మాత్రం ఇస్తామంటూ కెఎస్ఆర్‌టిసి సిబ్బంది తీరు....



ప్రమాద సంఘటనకు కారణమైన బస్సు వద్ద డ్రైవర్,కండెక్టర్ల వద్ద పంచాయితీ నిర్వహిస్తున్న భాధితురాలి కుటుంబంతో పాటు స్థానిక ఆర్‌టిసి సిబ్బంది..బస్సు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న క్షతగాత్రురాలు రామలక్ష్మి.

**గుంతకల్లు, మార్చి 02 ప్రభాతవార్త :** గుంతకల్లు ఆర్‌టిసి బస్టాండులో గురువారం ఉదయం దాదాపు 11గంటల సమయంలో కర్నాటక రాష్ట్రం బళ్లారి జిల్లా కేంద్రం కెఎస్ఆర్‌టిసి డిపోకు చెందిన ఓ డ్రైవర్, కండెక్టర్‌ల నిర్లక్ష్యం తీరు కారణంగా ఓ ప్రయాణీకురాలు క్షతగాత్రురాలై ఆసుపత్రికి చేరుకున్న వైనం చోటుచేసుకుంది. సదరు సంఘటనలో క్షతగాత్రురాలి పట్ల ఓ ప్రైవేట్ వైద్యశాలలో వైద్యుడు ప్రథమంగా శస్త్ర చికిత్సల నిమిత్తం దాదాపు రూ.47వేలు మేర ఆర్థికంగా ఖర్చుంటుందని, మందుల ఖర్చు అదనంగా ఉంటుందని తెలిపాడని, పోలీస్ కేసులు తమకు వద్దని కేవలం ఆమె శస్త్ర చికిత్సల వైద్యఖర్చులు మాత్రం ఇవ్వాలని క్షతగాత్రురాలు బంధువులు డిమాండ్ చేశారు. కాని వారి డిమాండ్ పట్ల కెఎస్ఆర్‌టిసి బస్సు డ్రైవర్, కండెక్టర్‌లు మాత్రం ససేమిరా అన్న తీరులో పోలీస్ కేసు పెట్టుకో అంటూనే తాము రూ.10వేల నగదును అందించేందుకు సంసిద్ధత వ్యక్తం చేయడం గమనార్హం. ఇదిలా ఉండగా ప్రమాద సంఘటనపై క్షతగాత్రురాలు బంధువులుతో పాటు స్థానికంగా ఉన్న పలువురు ప్రయాణీకుల సమాచారంమేరకు... సదరు క్షతగాత్రురాలు గుంతకల్లు మండలం పాతకొత్త చెరువు గ్రామంకుచెందిన రామాంజినేయులు, రామలక్ష్మి దంపతులు వ్యవసాయకూలీ నిమిత్తం రెండు మాసాలుగా విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామంలో కూలీ నిమిత్తం రావడం జరిగిందన్నారు. కాగా శుక్రవారం తమ స్వగ్రామంలో ఉరుసు మహోత్సవం జరుగుతున్న నేపథ్యంలో గ్రామంకు ఉదయం సదరు కెఎస్ఆర్‌టిసి బళ్లారి (2) డిపోకు చెందిన కెఎ - 34ఎఫ్ - 1237 వాహనంలో గుంతకల్లుకు ప్రయాణం సాగించామన్నారు. గుంతకల్లుకు చేరుకోగానే బస్సు దిగిన వెంటనే తమ టికెట్లకు సంబంధించి చిల్లర పైకం తీసుకునేందుకు బస్సు వెనక భాగంలో కండెక్టర్ ఉన్న చోటుకు ఆమె చేరుకోగా ఉన్నఫళంగా బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం తీరులో వాహనంను వెనకకు తరలిస్తూ ఆమెను తాకడంతో కిందపడిందన్నారు. దీంతో కండెక్టర్‌తో పాటు స్థానికులు కేకలు వేయడంతో డ్రైవర్ అప్రమత్తమై బస్సును ఆపి కిందకు రాగా జరిగిన సంఘటనపై కండెక్టర్ తక్షణం అక్కడనే ఉన్న ఓ ఆటోడ్రైవర్‌ను సంప్రదిస్తూ ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యసేవలను అందించాలని కోరాడన్నారు. దీంతో అతను ఓ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యుని సంప్రదించగా మరో ఆసుపత్రికి తరలించాలని సూచించారన్నారు. దీంతో సదరు ఆటోడ్రైవర్ ఎముకల వైద్యనిపుణుడి వైద్యశాలకు తరలించగా అక్కడ వైద్యపరీక్షల తదుపరి ఎముక ఫ్యాక్చర్ అయిందని అందుకు వైద్య శస్త్ర చికిత్సల నిమిత్తం మొదటగా దాదాపు రూ.47వేలు ఖర్చు అవుతుందని పేర్కొనడంతో ఆటోడ్రైవర్ కెఎస్ఆర్‌టిసి డ్రైవర్,కండెక్టర్‌ల వద్ద సమాచారం అందించగా తమ వద్ద అంతమొత్తం లేదంటూ ఎందుకు ఆ వైద్యశాలకు తీసుకెళ్లావంటూ ఆగ్రహం వ్యక్తం చేయడంతో క్షతగాత్రురాలి బంధువులకు సమాచారం అందగా వారు ఆర్‌టిసి బస్టాండ్‌కు చేరుకుని వారిని నిలదీశారు. దీంతో సదరు కెఎస్ఆర్‌టిసి సిబ్బంది స్థానిక ఆర్‌టిసి డిపో అధికారుల వద్ద మొరపెట్టుకుని పంచాయితీ చేయాలని ప్రాధేయపడ్డారు. దీంతో వారు జరిగిన తంతుపై విచారణ చేపట్టి కెఎస్ఆర్‌టిసి సిబ్బంది నిర్లక్ష్యం తీరును గుర్తించి క్షతగాత్రురాలి పట్ల న్యాయం చేసేందుకు గాను వారు సదరు ప్రైవేట్ వైద్యశాలకు తరలివెళ్లారు. కాగా క్షతగాత్రురాలు ఓ వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తూ కుటుంబ జీవనం సాగించాలని, ఈ సంఘటనతో ఆమె చాలాకాలం మంచంపై జీవనం సాగించాల్సిన దుస్థితి కల్పించారంటూ స్థానికులు సదరు కెఎస్ఆర్‌టిసి డ్రైవర్, కండెక్టర్ల తీరు గర్హనీయమని బాహటంగా పేర్కొంటుండటం గమనార్హం.

## రైలు పయనంలో జారిపడ్డ ఓ వృద్ధ ప్రయాణీకురాలు

### - స్వల్పగాయంతో తృటిలో తప్పిన ప్రాణాపాయం


ప్రమాదవశాత్తు జారిపడ్డ ప్రయాణీకురాలు జి.సుంకమ్మ

**గుంతకల్లు, మార్చి 02 ప్రభాతవార్త :** గుంతకల్లు నుండి హుబ్లీకు పయనమైన ఓ ప్యాసింజర్ రైలు నుండి ప్రమాదవశాత్తు దాదాపు ఏడు పదుల వయస్కురాలైన ఓ వృద్ధ ప్రయాణీకురాలు జారిపడి స్వల్ప గాయంతో తృటిలో తప్పిన ప్రాణాపాయ ప్రమాద సంఘటన గురువారం మధ్యాహ్నం గుంతకల్లు పట్టణ శివారులో చోటుచేసుకుంది. సదరు సంఘటనకు సంబంధించి క్షతగాత్రురాలు బంధువులు తెలిపిన వివరాలమేరకు... గుంతకల్లు పట్టణపరిధిలోని బెంచి కొట్టాల ప్రాంతంలో నివాసముంటున్న జి.మస్తానప్ప (లేట్)భార్యజి.సుంకమ్మ తనతనయుడు ఆంజినేయులుతో కలసి కర్నాటక రాష్ట్రం గదగ్ పట్టణంకు వెళ్లేందుకు గాను మధ్యాహ్నం హుబ్లీ ప్యాసింజర్ రైలుకు ప్రయాణమయ్యారన్నారు. వారిరువురు రైలులో ప్రయాణిస్తున్న సమయంలో తన తనయుడికి సమాచారం ఇవ్వకుండానే వృద్ధురాలు ఒంటరిగా రైలు బోగీలో బహిర్భూమికి వెళ్లిందని కాని గుంతకల్లు - బళ్లారి - ఆదోని రైలుమార్గం పాత ఐటిసి కార్యాలయం వద్ద ప్రమాదవశాత్తు రైలు నుండి జారి కిందపడింది. దీంతో కొద్ది సమయం వరకు ఆమె పడిన సంఘటన తనయుడికి తెలియకపోగా తల్లి కనిపించడం లేదని గుంతకల్లులో నివాసముంటున్న తన బంధువులకు సమాచారం ఇస్తూ రైలు మార్గం వైపుగా వెతకాలని ఉచిత సలహా ఇచ్చాడన్నారు. దీంతో తాము అప్రమత్తమై రైలుమార్గం మీదుగా వెతకగా దాదాపు మూడు గంటల సమయం దాకా సదరు ప్రాంతంలో ఒంటరిగా ఓ మూలన కూర్చున్న తీరును గుర్తించి ఊపిరి పీల్చుకున్నామన్నారు. తాను ప్రమాదవశాతు పడిన తీరులో మృత్యుంజయురాలుగా ఎలాంటి రక్తగాయాలు కాకపోవడం, చిన్నపాటి ఓ చేయి మాత్రం భాధ ఉందంటూ ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. కాగా సదరు ప్రమాదంలో వృద్ధురాలు కిందపడిన సంఘటనను స్థానిక ప్రాంతంలో విధులను నిర్వహిస్తున్న ఓ రైల్వేఉద్యోగి గుర్తించి 108కు సమాచారం అందించడంతో వారు గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న నేపథ్యంలో తాము గుర్తించి ఆ వాహనంను అనుసరించి ఆసుపత్రికి చేరుకున్నామన్నారు. ఇదిలా ఉండగా సదరు క్షతగాత్రురాలైన వృధురాలుకు 108 వాహన సిబ్బంది ఆమెకు ప్రథమ చికిత్సల అనంతరం ఆసుపత్రికి తరలించగా వారు చేసిన వైద్యం చాలంటూ ఓ రెండు పూటలకు గాను కొన్ని మందులను అందిస్తూ రేపు ఉదయం ఆసుపత్రికి వైద్య చికిత్సల నిమిత్తం రావాలంటూ ఉచిత సలహాతో చేతులు దులుపుకున్న దయనీయ దుస్తితిగా ఆసుపత్రి వైద్య ఆరోగ్య సిబ్బంది తీరుండటం శోచనీయమని పలువురు ఆరోపణలుగా విమర్శలు చేయడం భాధాకరం.

## పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి షేక్‌ఇమామ్‌వలి గోరంట్లలో విస్తృత ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎల్‌సి అభ్యర్థి

**గోరంట్ల, మార్చి 2 ప్రభాతవార్త :** పశ్చిమరాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ ఇమామ్ వలి గోరంట్ల పట్టణంలో ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల్లో పట్టభద్రులను కలిసి తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజనులు, ముస్లిం మైనార్టీ సంస్థలు, ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజాసంఘాల మద్దతుతో ఎన్నికల బరిలో నిలిచిన సేవకుడు ఉత్సాహవంతుడు, విద్యావంతుడు షేక్‌ఇమామ్‌వలికి ఒక్కసారి అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రియాజ్, పాల్గొన్నారు.

## మార్క్‌ఫెడ్ ద్వారా పప్పుశనగలు కొనుగోలు - మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ

శింగనమల, మార్చి 2 ప్రభాతవార్త

మండల పరిధిలో రైతులు పండించిన పప్పుశనగలు కనీస మద్దతు ధర ఒక క్వింటాలుకు 5,335తో రాష్ట్రప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయు టకు నిర్ణయించిందని, మండల వ్యవసాయ అధికారి చిన్నమ్మ పేర్కొ న్నారు. గురువారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండల పరిధి లోని రైతులు తాము పండించిన వ్యవసాయ ఉత్పత్తులను మార్క్‌ఫెడ్ ద్వారా సంబంధిత ఆర్‌బికెలలో కానీ, పిఏ సిఎస్ లేదా డిసిఎంఎస్ కొనుగోలు ఏజె న్సీల ద్వారా తమ ఉత్పత్తులను అమ్ముకోవాలన్నారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం లేని పప్పుశనగలను కొనుగోలు చేయబడవన్నారు. ఈ క్రాప్‌లో సాగు నమోదు చేసుకున్న రైతులు తిరిగి తమ పేర్లను ఆర్‌బికెలలో సిఎంఎపి పిలో పేర్లను నమోదు చేయించుకోవాలని, నమోదు కాని రైతుల నుంచి సరుకు కొనుగోలు చేయడం కుదరదన్నారు. సిఎం ఎపిపిలో నమోదు చేసుకు న్న రైతులు తమ పంట ఏ రోజు విక్రయించుకోవాలో వారి రిజిస్ట్రర్ మొబైల్ కు మెసేజ్ వస్తుందన్నారు. రైతులు తమ పప్పు శనగల పంటను ఇంటి వద్దనే ఆరబెట్టుకుని, శుభ్ర పరుచుకుని ఆర్‌బికెల వద్ద కొనుగోలు చేసిన కేంద్రాల వద్దకు ఒక శాంపిల్‌ను మాత్రమే తీసుకుని రావాలన్నారు. రైతులు వారి ఆధార్‌కార్డు, నకలు, పట్టాదారు పాసుపుస్తకం నకలు, బ్యాంకు పాసు పుస్తకం నకలు తీసుకుని కొనుగోలు అధికారికి అందజే యాలన్నారు. అమ్మడానికి తెచ్చిన సరుకును తేమ శాతం కొలిచే మిషన్‌లో కొలిచి 14 శాతం కంటే ఎక్కువగా ఉన్నట్లైతే అయి తే అట్టి సరుకు కొనుగో లు చేయరన్నారు. గోను సంచులను రైతు లకు కొనుగోలు కేంద్రంలోనే ఇస్తామని ముందు గానే గోనె సంచులు ఇవ్వరు. సరుకు నాణ్యతా ప్రమాణాలు సరిగా ఉంటే అప్పుడు గోనె సంచులు అందజేస్తారన్నారు. రోజు కు ఒక రైతు వద్ద 25 క్వింటాళ్లు పంపిణీ చేస్తామ ని, ఒక రైతు వద్ద ఎన్ని క్వింటాళ్లు కొనుగోలు చేయాలన్నది సిఎం ఎపిపిలో ముందుగానే నిర్ణయించడం జరుగుతుంద న్నారు. రైతులు తమ సరుకును కొను గోలు కేంద్రంలో విక్రయించి, లారీలో లోడింగ్ ఖర్చులు వివరాలు రైతులే భరిం చాలన్నారు. రైతులు అమ్మిన సరుకును కొనుగోలు కేంద్రం వారు నిర్దేశి ంచిన గోదాంకు పంపిన తర్వాత సరుకును పరీక్షించి గోదాములో దింపిన తర్వాత డబ్బులు చెల్లించడం జరు గుతుందన్నారు. రైతులు తమ బ్యాంకు ఖాతాను ఆధార్‌కార్డుతో అనుసంధా నం చేయించుకోవాలన్నారు. నగదు చెల్లింపు నేరుగా తమ ఆధార్ కార్డుతో అనుసంధానం చేసినా బ్యాంకు ఖాతాకు చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.



ఏఓ చిన్నమ్మ

## ఆలోచించి ఓటెయ్యండి.. అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లండి
### - నియోజకవర్గం ఎమ్మెల్సీ పరిశీలకులు చింతమనేని ప్రభాకర్

గార్లదినె ్న, మార్చి 2 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో వైఎస్‌ఆర్‌సిపి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసినటువంటి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ సమీక్ష సమావేశం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దెందులూరు మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ పరిశీలకులు చింతమనేని ప్రభాకర్ సమావేశాని కి హాజరై నియోజకవర్గ పరిధిలోని ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడుల ఆధ్వర్యంలో సమావేశంలో మాట్లాడు తూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై వైఎస్‌ఆర్‌సిపి నాయ కులు ఏదో ఒక రకమైనటువంటి కేసులను బనాయించి పలు రకాలుగా ఇబ్బం దులకు గురి చేస్తున్నారన్నారు. కావున ఇటువంటి పార్టీ వారికి బుద్ధి చెప్పా లంటే టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థికిఓటు వేసి వేయించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యురాలు గాండ్ల కార్పోరేషన్ మాజీ చైర్‌పర్సన్ విశాలాక్షి, జడ్పిటిసి సభ్యులు ఆదినారాయణ, గేట్ కృష్ణారెడ్డి, వడ్డెర్ల సాధికారత జిల్లా అధ్యక్షులు వడ్డే వన్నూరు, కప్పలకొండ పుల్లన్న కల్లూరు సుధాకర్‌రెడ్డి, ఇల్లూరు నాగేంద్ర, టిఎన్‌టియుసి బాబ య్య , తెలుగు యువత మండ లాధ్యక్షులు శ్రీనాథ్‌నాయుడు, ఐటిడిపి మండల అధ్యక్షులు శ్రీధర్‌నాయుడు, ముంటి మడు గు కొత్తపల్లి గంగాధర్, అశోక్, డాబా జగదీష్, కణం పల్లి హరి ప్రసాద్‌రెడ్డి, ప్రవీణ్ కుమార్ గౌడ్, జగ్గాల నాగార్జున, కల్లమడి బాబా ఫక్రుద్దీన్, ఎగువ పల్లి రామచంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు, తదిత రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పరిశీలకులు చింతమనేని ప్రభాకర్

## ఓటుతో ప్రభుత్వానికి బుద్ది చెబుతాం
### - గ్రాడ్యుయేట్లకు మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పిలుపు

అనంతపురం అర్బన్, మార్చి 2 ప్రభాతవార్త

ఓటుతో ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని గ్రాడ్యుయేట్ ఓటర్లకు మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పిలుపు నిచ్చారు. గురువారం పశ్చిమ రాయల సీమ గ్రాడ్యుయేట్ అభ్యర్థి భూమిరెడ్డి రామగో పాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ నగరంలోని బ్యాంకులు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో ప్రచారం నిర్వహించారు. కర పత్రాలు అందించి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని ఓటర్లను కోరా రు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలకు గ్రాడ్యు యేట్ ఎన్నికలు మొదటి మెట్టుగా పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే గ్రాడ్యు యేట్ ఓటర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున ఈ నెల 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు వేయాలన్నారు. రాష్ట్రంలో నిరు ద్యోగ సమస్య తాండవిస్తోందని, ఉద్యోగులకు సకాలంలో జీతాలు, పెన్షనర్లకు ప్రతినెల వేతనాలు అందక సతమత మవుతున్నారని, రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నాశనమయ్యాయన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమ స్య పరిష్కారం ఒక్క తెలుగు దేశం ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఏరియా ఇన్‌చార్జ్ సతీష్, నగరాధ్యక్షులు రమణ, నారాయణస్వామి యాదవ్, మాజీ కార్పోరేటర్ నటేష్ చౌదరి, డాక్టర్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మి ప్రసాద్, తెలుగు యువత నాయకులు సుధాకర్ యా దవ్, నగర కార్యదర్శి ముక్తియార్, కూచి హరి, మార్కెట్ మహేష్, గోపా ల్‌గౌ డ్, జేయం బాషా, పావురాల శేఖర్, దూదేకుల రఫి, కుళ్లాయప్ప పాల్గొన్నారు.







ప్రచారం నిర్వహిస్తున్న వైకుంఠం ప్రభాకర్ చౌదరి, టిడిపి నేతలు

## మేనిఫెస్టోను విడుదల చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి షేక్ గైబువల్లి

అనంతపురం న్యూటౌన్, మార్చి 2 ప్రభాతవార్త

అనంతపురంపట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో గురువారంఉదయం 11 గంటలకు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి షేక్ గైబువల్లి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎన్నికల మేనిఫె స్టోను విడుదల చేశారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాసన మండలి వద్దు అని చెప్పి శాసన సభలో ప్రకటించిన ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో వైఎస్. రాజశేఖర్‌రెడ్డి శాసన మండలి ఏర్పాటుకు సంబంధించి శాసనభలో ప్రకటించినప్పుడు అప్పటి ప్రతిపక్షనేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాసన మండలి ఏర్పాటు వలన అనవస రమైన ప్రజాధనం వృథా అవుతుందని శాసన మండలి వలన రాష్ట్రానికి ఎటువంటి ఉపయోగం లేదని శాసన సభ నిర్ణయాన్ని శాసన మండలి 3 నెలల వరకే ఆఫ్ కలదని అంత టితో ఆగకుండా రాష్ట్రపతిఎ న్నికలలో కూడా ఎమ్మెల్సీ ఓటు వేసే అవకాశం ఉందని చాలా చిన్న చూపుగా మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో యూవా రాష్ట్ర కోశాధికారి హాజీకరీమ్, అనంతపురం గౌరవాధ్యక్షులు తాడి మర్రి శివారెడ్డి, ఉరవకొండ గౌరవాధ్యక్షులు డా.నిజాముద్దీన్, జిల్లా అధ్యక్షులు కలుగోడు మనోజ్‌కుమార్; సర్దార్‌వలి, యూవా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మేనిఫెస్టోను విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి షేక్ గైబువల్లి

## ప్రజలకు ఇబ్బందులు సృష్టిస్తే చూస్తూ ఊరుకోం
### - రోడ్డు మూసివేత ప్రయత్నాన్ని అడ్డుకున్న వైసీపీ నేతలు

పామిడి, మార్చి 02 ప్రభాతవార్త

ప్రజల సౌకర్యాలకు ఇబ్బం దు లు సృష్టిస్తూ వారి జీవన విధా నానికి అడ్డంకులు సృష్టిస్తే చూస్తూ ఊరుకోబోమని వైసీపీ జడ్పీటీసీ సభ్యురాలు లావ నూ రు శోభామధుసూదన్‌రెడ్డి భర్త, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావ నూరు మధుసూదన్‌రెడ్డి, పట్టణ సచివాలయ కన్వీనర్ బిబిఎస్ ఆసిఫ్, 6వ వార్డు ఇన్‌చార్జ్ జోజోడే కుమార్ హెచ్చరించారు. పట్టణంలోని అంబాభ వాని అమ్మవారి దేవాలయ సమీ పంలో ప్లాట్ యజమాని రోడ్డు మూసివేత ప్రయత్నాన్ని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం వైసీపీ నేతలు అడ్డుకున్నారు. రోడ్డుకు ఇరువైపులా ప్లాట్ ఉండగా రోడ్డు కూడా ప్లాట్‌లోకి వస్తుందని అసలు ఇక్కడ రోడ్డే లేదని ప్లాట్ యజమాని పెట్రోల్‌బంకు ఏర్పా టుకు స్థలాన్ని క్లీన్ చేయిస్తుండగా మురుగునీరు ఎక్కడికక్కడ స్థంభించి పోయింది. దీంతో మురుగునీటిని పైపుల ద్వార దారి మళ్లిస్తుండగా చిన్న పాటి పైపులగుండా మురుగునీరు ఎలా ముందుకెళ్తుందని వర్షాలు సంబ విస్తు వరదనీరు ఉధృతంగా ప్రవహించి కాలనీ మొత్తం నీట మునుగుతుందని అక్కడి ప్రజలు వాపోయారు. వైసీపీ నేతలు అక్కడి స్థలాన్ని, రోడ్డును పరిశీ లిస్తూ రోడ్డును మూసివేసేందుకు ప్రయత్నిస్తుండటం ఎంతవరకూ సమంజ సమని ప్రశ్నించారు. ఒకవైపు ప్రజా ప్రయోజనాల కోసం మేమంతా పాటు పడుతుంటే ప్లాట్ యజమాని ఇక్కడి స్థలంతో పాటు రోడ్డు కూడా మాదేన ంటూ పనులను చేయస్తుండటం దారుణం అన్నారు. ఎంతటి వారైనా ప్రజల కు ఇబ్బందులు సృష్టిస్తూ వారి హక్కులను కాలరాస్తే చటరీత్యా చర్యలకు బాధ్యులవుతారని తెలియజేస్తూ తామంతా ప్రజల పక్షాన ఉంటూ వారి న్యాయం చేకూరుస్తామని వారు వెల్లడించారు.



.రోడ్డును పరిశీలిస్తున్న వైసీపీ నేతలు

## ఎస్సీ, ఎస్టీలకు రుణాలు మాఫీ చేయాలి
### - కొత్త నిధులు లేవు పాత రుణాలు వసూలకు వేధిస్తున్నారు - సాకే హరి

అనంతపురం న్యూటౌన్, మార్చి 2 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీల సంక్షమ్ర నిధులను నైయా పైసా ఇవ్వలేరు కానీ పాత రుణా లు వసూలు పేరుతో వేదించడం తగదని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండ్డిపడ్డారు. శుక్రవారం దామోదరం సంజీవయ్య భ వన్‌లోని ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్ కార్యాలయాల ముందు ఎస్సీ, ఎస్టీ రు ణా లు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ జెఏసి ఆధ్వర్యంలో నిరసన చేప ట్టా రు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ కార్పోరేషన్లకు ఇప్ప టి వరకు నయా పైసా విడుదల చేయలేదంటే ఎస్సీ, ఎస్టీలకు ఆర్థికంగా అణచివేస్తున్నారన్నారు.

ఎన్ఎస్ఎఫ్ డిసి.ఎన్ఎస్టీఎఫ్ డిసి.వృత్తి ఉపాధి, బ్యాంక్ సహకార రుణా ల, కనిపించకుండా పోయాయన్నారు. 2019 సంవత్స రంలోని మం జూరైన రుణాలను వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత పంపి ణీ చేస్తూ ఫోటోలకు ఫోజులిచ్చారని వాపోయారు. ప్రభుత్వ పాలన ముగు స్తోందని పైసా నిధులు మంజూరు చేయకపోవడం సిగ్గు చేటన్నారు. నవర త్నాల పేరుతో మా బతుకులు కొల్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణాలు వసూలు కోసం లబ్దిదారులను వేదిస్తూ నోటీసులు పంపడమే కాక జామీను దారుల నుంచి జీతాలు కటింగ్ చేయడంతో లబ్దిదారులు, జామిన్ దారులకు జగడం పెడుతున్నారని ధ్వజమెత్తారు. వేల కోట్లు ఎగవేసిన వారిని పట్టించు కోరు కానీ, పేదలపై ప్రతాపమన్నారు. కేంద్ర ప్రభుత్వ రుణాలను రాష్ట్ర ప్ర భుత్వం వసూలు పేరుతో రాసి రంపాన పెడుతోందన్నారు. రద్దు చేసిన సం క్షేమ పథకాలను సాధించుకోవడానికి ఎస్సీ, ఎస్టీలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రేకులకుంట రామాంజి నే యులు, సాకే ఆదిశేషు, రామకృష్ణ, బండారు శ్రీరాములు, చెన్నకేశవ, ప్రతాప్, శ్రీధర్ పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు గత నెలలో భాగా ఉపయోగపడిన డయల్ 100 - జిల్లా ఎస్పీ డా.పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, మార్చి 2 ప్రభాతవార్త

జిల్లా నుంచి డయల్ 100కు గత నెలలో 1,565 ఫోన్ కాల్స్, 28 కేసుల నమోదు చేసి నట్లు జి ల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఒక ప్రక టన ద్వారా తెలియజేశారు. డయల్ 100 కు వచ్చిన అన్ని కాల్స్‌కు పోలీసుల తక్షణం స్పంది ంచారన్నారు. జిల్లాలో వేర్వేరు సంద ర్భాలలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లోని 16 మం ది రోడ్డు ప్రమాద క్షతగాత్రుల ప్రాణాలు కాపాడారు. జిల్లాలో వివిధ కారణాలతో ఆత్మ హత్యా య త్నంకు వేర్వేరుగా పాల్పడిన 6 మంది ప్రాణాలు కాపాడాన్నరు. జిల్లా వ్యాప్త ంగా ఒక బాల్య వివాహం న ఇలుపుదల చేసినట్లు తెలిపారు. బాడిలీ అఫెన్స్ కట్టడి, ఈవ్ టీజర్లకు కౌన్సి లింగ్, పలు కేసుల నమోదు చేసినట్లు తెలిపారు. పేకాట, ప్రజా పంపిణీ బియ్యం అక్రమ తరలింపు, అక్రమ మద్యం, ఇసు కలపై పోలీసులు పలు చోట్ల చర్యలు తీసుకు న్నారని తెలియజేశారు.



జిల్లా ఎస్పీ డా.పక్కీరప్ప కాగినెల్లి

## బాగా చదువుకుని అందరూ పాస్ కావాలి
### - విద్యార్థులకు బిసి వెల్ఫేర్ డిడి సూచన



మాట్లాడుతున్న బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి



విద్యార్థులకు పెన్నులు, అట్టలు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, మార్చి 2 ప్రభాతవార్త

జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా బిసి వెల్ఫేర్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని బిసి స్టడీ సర్కిల్‌లో అనంతపురం డివిజన్ పరిధిలో బిసి హాస్టల్‌లోని పదో తరగతి విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ఆ శాఖ డిడి కుష్బూ కొఠారి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్‌లోని విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టిందని వారి కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు. గత ఏడాది పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం తగ్గిందని ఈ సారి 100 శాతం ఉత్తీర్ణత కోసం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అనం తపురం ఏబిసి డబ్ల్యూఓసుభాషిని, స్థానిక బిసి హాస్టల్ వార్డెన్ మారుతిప్ర సాద్, కంబయ్య, ఠాగూర్, నాయక్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సాయికుమారుని ఆత్మహత్యకు కారణమైనటువంటి దోషులను వెంటనే శిక్షించాలి
### - విద్యార్థిని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్తిక సాయం అ ందించాలి
### - ప్రగతి శీల ప్రజాసమ విద్యాయర్థి సంఘం పిడిఎస్‌యు జిల్లా కమిటీ నేతలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 2 ప్రభాతవార్త

పిడిఎస్‌యు అనంతపురం జిల్లా కమిటీ సభ్యులు ఆ గ్రామానికి చేరుకుని తల్లిదండ్రులను పరామర్శించడం జరిగింది. ఈ ఘటనపై పిడిఎస్‌యు ప్ర ధాన కార్యదర్శి జి.వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. నిన్నటి రోజు అనం తపు రం ఉమ్మడి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం కోటపల్లి గ్రామం చెందిన హరిజన లక్ష్మినారాయణ, మూడవకుమార్తె, సాయికుమారిని (9వ తరగతి చదువు తున్న) అనే దళిత విద్యార్థినీ తన సొంత నివాసంలో ఆకతాయిల వేదింపు ఏలు తాళలేక ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ ఘటన జరిగిన 24 గంటలు అవుతున్నా నింధితులను ఇంత వరకు పట్టుకోకపోవడం నిజంగా ఒక దళిత విద్యార్థినిల పట్ల దళితుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న వైఖరి మరొకసారి బయటపడింది. ఇప్పటికైనా ఈ ఘటనకు కారకులైన టువంటి వాళ్లని వెంటనే శిక్షించాలి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడా ల్సిన అవసరం ఉంది. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నగర అధ్యక్షులు బండారు శంకర్, కమిటీ సభ్యులు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాలోకేష్‌ను గజమాలతో సత్కరించిన మండల టీడీపీ నేతలు

శింగనమల, మార్చి 2 ప్రభాతవార్త

టిడిపి యువనాయకుడు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్రలో గురువారం శింగ నమల టిడిపి నేతలు పాల్గొన్నా రు. చంద్రగిరి నియోజక వర్గం కొండేపల్లిక్రాస్ వద్ద టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్. రా జు, అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృ ష్ణమూర్తి ఆధ్వర్యంలో నారా లోకేష్‌ను గజమాలతో సన్మానించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలతో మమేకమై చేస్తు న్న పాదయాత్ర తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాలకు పెద్ద ఎత్తున ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులునాగరాజు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, పెద్ద నాగముని, బిసి సెల్ నా యకులు బ్యాళ్ల నాగేంద్ర, నరేంద్రకు మార్‌యాదవ్, కోయగూర పెద్దన్న, చెం డ్రాయుడు, లోలూరు నారాయణ స్వామి, తరిమెల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



నారా లోకేష్‌ను గజమాలతో సత్కరిస్తున్న టిడిపి నేతలు

## ఉచిత శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి

నార్పల రూరల్, మార్చి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శివకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో 5వ తరగ తి ప్రవేశ పరీ క్షలకు ఉచితంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్న ట్లు ట్రస్ట్ ప్రతినిధులు పేర్కొన్నా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని పేద విద్యా ర్థులను దృష్టిలో వుంచుకుని వారి భవిష్యత్తుకు బంగారు బాట లు వేయాలనే సంకల్పంతో గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిక్షణా తరగతులు ఈ నెల 3 నుండి ఏప్రిల్ 23వ వరకు జరగను న్నట్లు నిర్వాహ కులు తెలిపారు. ఈ శిక్షణకు 4వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు సద్విని యో గం చేసుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు లగినేని నాగరాజు (781599010), గంగి పుల్లయ్య (9493881973, బాబాఫకర్దీన్ (990 8204240), కొండిశెట్టి ప్రవీణ్‌కుమార్ (9000223224)లకు సంప్రదిం చాలని వారు తెలిపారు.



మాట్లాడుతున్న ట్రస్ట్ ప్రతినిధులు

## విద్యుత్ సంస్థలను కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టడం దుర్మార్గం
### - ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి - ఎపి ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివయ్య

అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త బ్యూరో

విద్యుత్ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ కార్పోరేట్ కంపెనీలకు కట్టబె ట్టాలని చూస్తే బిజెపి ప్రభుత్వానికి పుట్టగతులుండవని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, ఏపి ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూని యన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివయ్య సంయుక్తంగా పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఆపరేషన్ సర్కిల్ పర్యవేక్షణ అధికారి కార్యాలయ ప్రాంగణంలో ఏఐటియుసి అనుబంధం ఏపి ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నోటీస్ బోర్డును గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. విద్యుత్ సంస్థలను అదాని, అంబానీలకు కట్టబెట్టడం కోసం మో దీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని మండి పడ్డారు. 8 ఏళ్ల కాలంలో బిజెపి ప్రభు త్వం వివిధ భారీ పరిశ్రమలు బొగ్గుగనులు, రైల్వే రక్షణ రంగానికి చెందిన ఆయుధ కర్మాగారం, బిఎస్‌ఎన్‌ఎల్, ఎల్ఐసితోపాటు విద్యుత్ రంగాన్ని సైత ం అధానికి ధారాదత్తం చేసే ందుకు మొగ్గుచూపిందని దుయ్యబట్టారు. విద్యు త్ చట్టానికి 2021 పేరుతో సవరణలు తెచ్చేందుకు పార్లమె ంట్‌లో బిల్లు ప్రవేశ పెట్ట డమే కాకుండా ఇందుకు నిదర్శనమని ఏకరువు పెట్టారు. ఈ కార్యక్ర మంలో ఎఐటియుసి జిల్లా అధ్య క్షుడు రాజేష్‌గౌడ్, డిస్కం అధ్య క్ష, ప్రధాన కార్యదర్శిలు సురేష్, జయమణి, జన్కో ప్రధాన కార్య దర్శి గంగాధర్, ఎపి ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఇబ్రహీం, రామస్వామి, డివిజన్ నాయకులు బాలప్ప, సుబ్బ య్య, నల్లప్ప, చంద్ర, కళ్యాణదుర్గం డివిజన్ నాయకులు హనీఫ్, మహేష్, రమేష్, యం. మహేష్ తదితరులు పాల్గొన్నారు.



నోటీసు బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం

## ఆడ పిల్లల చదువు సమాజానికి వెలుగు

బుక్కరాయసముద్రం, మార్చి 2 ప్రభాతవార్త

ఆడపిల్లల చదువులు సమాజానికి వెలు గని బుక్కరాయ సముద్రం వైద్యాధికారి డాక్టర్ స్వాతి లక్ష్మి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కెజిబివి పాఠశా లలో మహిళా దినోత్స వ వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆడపిల్లల చదువులు సమాజానికి వెలుగని సమాజంలో ఆడపిల్లలకు ప్రాము ఖ్యత, లింగ నిష్పత్తిపై అవగాహన కల్పిం చారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం ఎంటిపి చట్టం, దిశ చట్టం, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. పోషకాహారంపై ఆరోగ్యం, విద్య, రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ మోహన్ రావు, పిహెచ్ ఎఎన్ఎం చెన్నమ్మ, సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ, ఈశ్వరమ్మ, ఏఎన్‌యం అంజినమ్మ, ఎంపిహెచ్‌ఎల్ జయంతి, కెజిబివి కళాశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యాధికారి స్వాతి లక్ష్మి

## భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డిని గెలిపించండి

శింగనమల, మార్చి 2 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ పట్టభద్రు ల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తెలుగు దే శం పార్టీ మద్దతుతో పోటీ చేస్తు న్న భూమిరెడ్డి రామగోపా ల్‌రెడ్డిని గెలిపిద్దామని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పేర్కొన్నారు. గురు వారం మండల పరిధిలోని ఆకులేడు, మది రేపల్లి, లోలూరు గ్రామాలలో తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కాలవ శ్రీని వాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీధ ర్ చౌదరి, టూమెన్‌కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు ఆదేశాల మేరకు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డికి ప్రథమ ప్రాధా న్యత ఓటు వేసి యువత బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామ న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుళ్లా యప్ప, ఎం.ఆదినారాయణ, బండి పరుశురామ్, అనంతనే నిచౌదరి, బెస్త నారాయణస్వామి, ఆకులేడు పవన్, టిఎన్ఎస్ఎఫ్ బండి పరుశురామ్, నీళ్లపాళ్ల మల్లీ, దేరంగుల శంకరయ్య, మహ్మద్‌గౌస్, రంగస్వామి, కుమార్, అక్బర్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న టిడిపి నేతలు

## సిపిఐ ఆధ్వర్యంలో వినూత్న నిరసన

అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త బ్యూరో

పెరిగిన వంటగ్యాస్, నిత్యావస ర వస్తువుల ధరలను అదుపు చేయలేని ప్రభుత్వాలకు అధికారా లు దండగని సిపిఐ జిల్లా కార్దయర్శి జాఫర్ విమ ర్శించారు. కేంద్రం వంట గ్యాస్ ధరలను అమాంతంగా పెంచడ ంతో సిపిఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురు వారం పలువురు ఆ పార్టీ శ్రేణులు, పేద ప్రజలు గ్యాస్ సిలెండర్లను నెత్తిన పెట్టుకుని సిపిఐ కార్యాలయం నుంచి వినూత్నంగా నిరసన ర్యాలీ చే పట్టా రు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. ఎనిమి దేళ్లుగ్గఆ కేంద్ర ప్ర భు త్వం నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచడంతో తద్వారా పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా నష్ట పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోరు చుట్టు మీద రోకలి పోటులా మరోసారి వంట గ్యాస్ సిలెండర్ ధరను పెంచి వారిని దిక్కుతోచని స్థితిలో పడేసిందని బిజెపి ప్రభు త్వంపై ఆయన విరుచుకు పడ్డారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, లింగమయ్య, రాజేష్‌గౌడ్, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్, నవయుగ కాలనీ కార్దయర్శి రాజు, పలువురు ప్రజలు పాల్గొన్నారు.



వినూత్న రీతిలో నిరసన తెలి యజేస్తున్న సిపిఐ నేతలు, ప్రజలు

## చెంచు కుటుంబాలకు అందుబాటులో అంబులెన్స్
### - ఆర్డిటిసంస్థకు అందించిన ఐసిఐసిఐ ఫౌండేషన్

అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త బ్యూరో

నల్లమల అటవీ ప్రాంతంలోని లోట్టు 88 గ్రామాలలో నివశి స్తున్న చెంచు కుటుంబాలకు ఆరో గ్య సదుపాయం కల్పించడం కోస ం, ఆర్డిటి వారికి ఐసిఐసిఐఫౌం డేషన్ రూ.29లక్షలు విలువ చేసే అంబులెన్స్‌ను విరాళంగా అంద జేశారు. ఈ సందర్భంగా ఐసిఐ సిఐ ఫౌండేషన్ జోనల్ హెడ్ వేంకటేష్, ఐసిఐసిఐ బ్యాంక్ జోనల్ హెడ్ హరీష్‌బాబు, ప్రాజెక్టు మేనేజర్ శిరీషలు, ఆర్డిటి ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెక్టా ర్ డైరెక్టర్ విశాల ఫెర్రర్, ఆర్‌డిటి చైర్మన్ తిప్పేస్వామి సమక్షంలో వాహా నాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐసిఐసిఐ అధి కార్లు ఆర్‌డిటి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను అభినందిస్తూ, భవిష్య త్తులో కూడా సంస్థకు వారి సహాయము కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అలీ సయ్యద్, రిటైల్స్ హెడ్ సేల్స్ రీజనల్ హెడ్ వీరాస్వామి, బ్రాంచ్ మేనేజర్ సురేష్‌కుమార్, ఆర్డిటి రీసెర్చ్ మొగలైజేషన్ డైరెక్టర్ సాగర్‌మూర్తి, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.



అబులెన్స్‌ని వితరణ చేస్తున్న ఐసిఐసిఐ ఫౌండేషన్ సిబ్బంది

## ముమ్మరంగా ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

నార్పల రూరల్, మార్చి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గురువారం ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగం గా పశ్చిమరాయలసీమ పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూ మిరెడ్డి రాంగోపాల్‌రెడ్డికి మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకటనరసానాయుడు ఆధ్వ ర్యంలో మండలంలోని ఎంపిడిఒ కార్యాలయం, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రచారాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎర్రినాగప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ పిఎల్ లక్ష్మినారాయణ, జిల్లా తెలుగు యువత కార్యదర్శి చంద్రబాబు, టి.రామానాయుడు, వడ్డె మహేష్, తలారి హరీష్, మురళీ, నాగభూ షణ, తదితరులు పాల్గొన్నారు.

## :ఓటు హక్కుపై అవగాహన - ఎంపిడిఓ నిర్మలాకుమారి

శింగనమల, మార్చి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎమ్మెల్సీ ఎన్నికలకు సం బంధించి ఓటు హక్కు వనియోగంపై నేడు ఉద యం 10:30 గంటలకు మండల కేంద్రంలోని ప్ర జా పరిషత్ కార్యాలయంలో ఓటు హక్కుపై అవ గాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ నిర్మలాకుమారి, తశీల్దారు ఈశ్వరమ్మ పేర్కొన్నా రు. గురువారం వారు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మండల పరిధిలోని పట్టభద్రుల ఓటర్లు, ప్ర తి పాఠశాల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులు ఈ అవ గాహన కార్యక్రమంలో పాల్గొనాలని పేర్కొన్నారు.



ఎంపిడిఓ నిర్మలాకుమారి

## వివాహానికి ఆర్థిక సాయం
### - తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, మార్చి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెలగ్రామ నివాసి ఎస్.లక్ష్మిదేవి, ఎస్.నాగరాజు కుమారుడు మోహన్ వివాహానికి గురు వారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు 10వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపే దల కుటుంబాల పెళ్లిళ్లకు ఆర్థిక సాయ ం అందించడం ఎంతో సంతోషకరమని, వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కుమార్, గోరక శీన, సోము తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందిస్తున్న దండు శ్రీనివాసులు


### బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా NITTURU VIJAYA KUMAR REDDY, S/o N.PRABHAKAR REDDY, H.No.5-58, MADDALAPALLI, NARPALLI(M), ATP నందు నివసిస్తున్నారు. తాడిపత్రి శ్రీరామ్ సిటీ యూనియన్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : N.VIJAYAKUMAR REDDY
SY NO: 158, 157-2 Total: 10.60 Cents
The property is situates in NAYANIPALLI CROSS (V) with the following particulars.
DOC NO: 1646/2020
East: 25 FEET ROAD, South: PLOT NO :2, North: A.SEKHAR gari JAMINA, West : Anantapur to Tadipatri Road

RAMESWARA REDDY (Advocate), ANANTHAPUR

### బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా DUDEKULA KAMBHAGIRI RAMUDU, S/o D.KAMBAIAH, H.No.4-500, KANAKADRI PALLI(M), KURNOOL నందు నివసిస్తున్నారు. తాడిపత్రి శ్రీరామ్ సిటీ యూనియన్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY
This Property holder Name : D.K.RAMUDU
SY NO: 447, Total: 62 Cents
The property is situates in KANADRIPALLI (V) with the following particulars.
DOC NO: 1136/2010
East: ROAD, South: Govt. Poramboku Land, North: Land of K.Jagadeswara Reddy, West : Land of T.Narayana swamy

RAMESWARA REDDY (Advocate), ANANTHAPUR

# మాజీ జడ్పిటిసి మృతి.. వైఎస్ఆర్సిపికి తీరని లోటు

## - ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

బొమ్మనహాళ్, మార్చి 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని బొల్లనగుడ్డం గ్రామానికి చెందిన ఆమజీ జడ్పి టిసి నల్లారెడ్డి అనారోగ్యంతో బళ్లారిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెంది నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అంత్యక్రియలు గురువారం వారి స్వగ్రామంలో నిర్వహించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. మృతి చెందిన నల్లారెడ్డికి పెద్ద కుమారుడు అనిల్‌రెడ్డి, చిన్నకు మారుడు హనుమంతరెడ్డి , వీరి తోపాటు ఇద్దరు కూతుర్లు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. అంత్య క్రియలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరైఔ భౌతిక కాయా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి అంత్యక్రియల్లో పాల్గొని పాడెమోశారు. అనం తరం వారు విలేకర్లతో మాట్లా డుతూ.. నల్లారెడ్డి మృతి వైకాపాకు తీరని లోటని, జడ్పిటిసి మెంబర్‌గా బొమ్మనహాళ్ మండలానికి వారు చేసిన కృషి మరిచి పోలేనివని కొనియాడారు. వారితోపాటు రాయదుర్గం, మాజీ మున్సి పల్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, కణేకల్లు మాజీ ఎంపిపి రాజ్‌గోపాల్‌రెడ్డి, కణేకల్లు మాజీ జడ్పిటిసి నాగిరెడ్డి, బొమ్మనహాళ్ మాజీ ఎంపిపి లాలూసాబ్, వైఎస్ ఆర్‌సిపి మండల కన్వీనర్ ఈశ్వ ర్‌రెడ్డి, మండల నాయకులు చంద్రశేఖ ర్‌రెడ్డి, శ్రీధరఘట్ట సర్పంచు యోగేశ్వ ర్‌రెడ్డి, బొల్లనగుడ్డం సర్పంచు గాదిలి ంగ మండల వైస్ ఎంపిపి కందే పల్లి రమేష్, బుడేకల్లు పురుషోత్తం గౌడ్, కోటిరెడ్డి, బసవరాజు, వీరన్నగౌడ్, వీరితోపాటు వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు, మండల నాయకులు, వారి అభిమానులు పాల్గొన్నారు.



భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న కాపు రామచంద్రారెడ్డి



పాడిమోస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

# ఓ పథకం ప్రకారమే టీడీపీ నాయకులపై అక్రమ కేసులు

## - విలేకర్లపై హత్య యత్నం కేసులు పెట్టడం సబబేనా - ఎమ్మెల్యే పయ్యావుల, మాజీ మంత్రి పల్లె

కదిరి టౌన్, మార్చి 2 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో ఇటీవల చోటు చేసుకున్న ఉద్రిక్త సంఘటనల నేపథ్య ంలో సిఐ, వైసిపి నాయకులు టిడిపి నాయకులను టార్గెట్ చేసుకుని అక్రమ కేసులు బనాయించడం ఏ మాత్రం సమంజసం కాదని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ధ్వజమెత్తారు. ఇందులో భాగ ంగా గురువారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. తప్పు చేసిన అధికారులు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. సంఘ టనను కవర్ చేయడానికి వెళ్లిన మీడియా వారిపై హత్య యత్నం కేసులు పెట్టడం ఈ ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్న సంగతి ప్రజలు గమనిం చాలన్నారు. పలు పార్టీలు వస్తుంటాయి పోతుంటాయని అయితే అధికారులు పార్టీలకు అతీతంగా పని చేస్తే ప్రజలు ఆదరిస్తారన్నారు. అలా కాకుండా ఏక పక్షంగా వ్యవహరించి తప్పుడు కేసులు బనాయిస్తే అధికార మా ర్పిడి తర్వాత ఆ అధికారులు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని వారు హెచ్చరిం చారు. ప్రస్తుతం వైసిపి పాల నలో మితిమీరిన ఆగడాలు, దౌర్జన్యాలు పేట్రేగి పోయా యని, ఈ రాక్షస పాలనకు చర మగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయని వారు తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ మంత్రి పల్లె

# ఏపి ఎమ్మార్పిఎస్ క్యాలెండర్‌ని ఆవిష్కరించిన టిడిపి నేత పిజెఆర్

అనంతపురం, మార్చి 2 ప్రభాతవార్త బ్యూరో

గుంతకల్లు నియోజకవర్గానికి చెందిన పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవా నందరెడ్డి అనంతపురం ఆయన స్వగృహంలో గురువారం ఏపి ఎమ్మా ర్పిఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఏపి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్య దర్శి సాకే ఓబులేసు మాట్లాడుతూ.. రాష్ట్ర అధికారులు సువర్ణరాజు ఆదేశాల మేర కు ఏపి ఎమ్మార్పిఎస్ నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ప్రజల శ్రేయ స్సు కోసం నింతరం శ్రమించేవారు పేద ప్రజల ఆశాజ్యోతి పెరుమాళ్ల జీవాన ందరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని, జీవానందరెడ్డి చేసిన సేవా కార్యక్రమాలు జిల్లాలో ఎవరూ చేయలేని సేవ కార్యక్రమాలు చేశార న్నారు. కుల మత రాజకీయాల కతీతంగా సేవా కార్యక్రమాలు చేశారన్నా రు. ఆపదలో ఉన్న వారికి అబులెన్స్, శుభకార్యాలకు బస్సులు ఆలయాల కు భారీ విరాళాలు, విద్య, వైద్యం కోసం నిరంతరం పలు సేవా కార్యక్ర మాలు చేయడం ఆయనది మా మండలం కావ డం చాలా సంతోషంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎమ్మార్పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు, తాడిపత్రి మండల అధ్యక్షులు మహేష్, అనంతపురం అశోక్, ఎం.శేఖర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్లను విడుదల చేస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

# ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మీ ఓటు వైసిపి పతనానికి నాంది

## - పట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలి - ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి, మార్చి 2 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేసే ప్రతి ఓటు వైసిపి పతనానికి నాంది అనిమాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలో ఆమె ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

స్థానికంగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పని వేళలు పూర్తి అయిన తర్వాత ఉపాధ్యాయులను, కుంటిమద్ది గ్రామంలో పట్టభద్రులను కలిసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డికి ఓటు వేసి గెలి పించాలని వారు అభ్యర్థించారు. ఈ సందర్భ ంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. పట్ట భద్రులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆ లోచించి ఎన్నికల్లో ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.



టిడిపి ఓటు వేయాలని కోరుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

# ఈ కెవైసి చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయి

## - జిల్లాకలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 02, ప్రభాతవార్త ప్రతినిధి:

ఈక్రాప్ బుకింగ్‌తో పాటు ఈ కెవైసి చేయించుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రస్తుత రబీ సీజన్‌లో 100 శాతం ఈ పంట నమోదు ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా 95,535 ఎకరాల్లో వరి, వేరుశనగ, మొక్కజొన్న, ఇతర పం టలను రైతులు సాగు చేస్తున్నారన్నారు.

ఈ పంటలన్నింటినీ వ్యవసాయ శాఖకు చెందిన గ్రామ వ్యవసాయసహాయకులు 100 శాతం పూర్తిగా ఈ- పంట నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ పంట నమోదు వివరాలను రైతులందరూ సరిచూసు కోవాలని, యాప్‌లో వేలిముద్ర వేసి ఈ కెవైసి తప్పనిసరిగా చేయిం చుకోవాలన్నారు. అటువంటి రైతులకు మాత్రమే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు, ఏదేనీ ఇతర కారణాల వల్ల సంభవించే పంట నష్టాలకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం పొందడానికి అర్హులౌతారన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 96 శాతం మందిరైతులు ఈ కెవైసి చేయిం చుకున్నారని, మిగిలిన రైతులు మార్చి 04వ తేదీలోపు ఈ కెవైసిని పూర్తి చేసుకోవాలని, రైతుభరోసా కేంద్రాలకు వెళ్ళి రైతులు గడువులోపు ఈ ప్రక్రిను పూర్తి చేసుకోవాలని సూచించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకుందాం - జిల్లా అధ్యక్షులు పైలా

అనంతపురం సిటీ, మార్చి 2 ప్రభాతవార్త

రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతి ష్టాత్మకంగా తీసుకుని వైసిపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేద్దామని పార్టీ శ్రేణులకు వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య పిలుపునిచ్చారు. వైసీపీ జిల్లా కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్న పూస రవీంద్రారెడ్డి ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామచం ద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయించి గెలపించే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ప్రతి ఓటరును వ్యక్తిగతంగా కలిసి పార్టీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా చూడాలన్నారు. ముఖ్య మం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేప డుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించి వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటు వేసేలా చూడాల న్నారు. 2024 ఎన్నికలకు గెలుపు నకు ఎంతో కీలకమైన ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిని గెలిపి ంచుకుందామని ఆయన పేర్కొన్నారు.



మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య

## .పేదరైతులకు వైఎస్ఆర్‌సిపి జలకల ఒక వరం

### - అడిగిన ప్రతిరైతుకు ఉచిత బోరు

రాప్తాడు, మార్చి 2 ప్రభాతవార్త

.పేద, మధ్య తరగతి రైతులకు వైఎస్ఆర్ జలకల పతకం ఒక వరమ ని వైకాపా సీనియర్ నాయకులు డొక్కా రామచంద్ర పేర్కొన్నారు. రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడు మండల పరిధిలోని గాండ్లపర్తి గ్రామంలో వైఎస్ఆర్ జల కల పథకం ద్వారా రైతులకు బోర్లు వేస్తున్నారు. రైతు జి.గోపాల్‌రెడ్డి పొలంలో బోరు వేయగా పుష్కలంగా నీళ్ల పడ్డాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బూములు ఉండి బోర్లు వేసుకో వడా నికి అనేక ఇబ్బందులు పడుతున్న చిన్న, సన్నకారు మధ్య తరగతి రైతు లకు వైఎస్ఆర్ జలకల ఒక వరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిట్రా ఓబులేసు, జి.గోపాల్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, గంగాధర్; విజయశంకర్, నల్లగో పాల్, విజయ్, ఈశ్వరయ్య, మహేష్, రమేష్ తదతరులు పాల్గొన్నారు.



బోరు వేస్తున్న దృశ్యం

## పూజారి పోతులయ్యకు నివాళులు అర్పించిన ఎంపిపి

రాప్తాడు, మార్చి 2 ప్రభాతవార్త

రాప్తాడు మండల పరిధిలోని గంగ లకుంట గ్రామానికి చెందిన పూజారి పోతులయ్య కరెంట్ షాక్‌కు గురై మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి వెళ్లి పూజారి పోతులయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాప్తాడు మండల యర్రగుంట గ్రామానికి చెందిన గొర్ల లక్ష్మిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి గొర్ల లక్ష్మిరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అలాగే మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



నివాళులర్పిస్తున్న రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి

## ఎన్నికల సమయం ఆసన్నమైంది

( మొదటి పేజీ తరువాయి ) ప్రతి వార్డులో 100 వరకు పట్ట భద్రులుగా ఉన్న ఓటర్లను తప్పని సరిగా కలిసి వారి మద్దతును కూడ గట్టుకోవాలన్నారు. పంచాయితీ పరిధిలో ప్రతి ఓటరును పోలింగ్ బూతుకు తీసుకొచ్చే బాధ్యత ఆ ప్రాంతానికి నియమి ంచిన వైసిపి ప్రతినిధిది అన్నారు. పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరు బ్యా లెట్ పేపర్‌లో 3వ స్థానంలో ఉందని, అభ్యర్థి ఎదురుగా ఉన్న ఖాళీ గడిలో మొదటి ప్రాధాన్యత 1 అని వేయాలని అందరూ బ్యాలెట్ పేపర్ సూచించిన బాక్సులో 1 అని పోలింగ్ ఇచ్చిన అధికారి పెన్నుతో మాత్రమే రాయాలని సూచించారు. కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా పట్టభద్రులోట్లు 7,963 ఉన్నాయని, అవి మొత్తం పోలయ్యే విధంగా ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ప్రతి ఓటరును పోలి ంగ్ బూత్‌కు తీసుకొచ్చి ఓటు వేయించి జగన న్న బలపర్చిన శాసనమండలి అభ్యర్థిని అఖండ విజయంతో గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి వెన్నపూసర వీంద్రారెడ్డి

# ప్రజా సంక్షేమయాత్రకు అడుగడుగునా జననీరాజనం

## - నవరత్నాలతో అర్హులందరికి లబ్ది - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు, మార్చి 2 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమయాత్ర పేరుతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పెద్దపప్పూరు మండలంలో చేపట్టిన పాదయాత్రకు అడుగడుగునా జననీరాజనం పట్టారు. మూ డవ రోజు గురువారం చేపట్టిన ప్రజా సంక్షేమయాత్ర మండలంలోని జూటూరు గ్రామం నుండి ప్రారంభమై వెంగంపేట, నరసాపురం గ్రామాల మీదుగా పెండేకల్లు గ్రామం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవర త్నాల పథకాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జనరంజకపాలన అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాల ద్వారా అర్హు లైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నేరుగా వారి ఖాతాల్లో నగదు జమ చేస్తోం దన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా ముఖ్యమంత్రి రా ష్ట్రం లో పారదర్శక పాలన సాగిస్తున్నారన్నారు. జగనన్న ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పాదయాత్రలో ఎమ్మెల్యే అందరి ని ఆప్యాయంగా పలుకరిస్తూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ అడిగి తెలు సుకున్నారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు వైసిపి ప్రభు త్వానికి పట్టం కట్టాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి టిసి రమాదేవి, ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, వైస్‌ఎంపిపి రామిరెడ్డి, బొందలదిన్నె రామయ్య, ఉపాధి హామి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేమనాథ్‌రెడ్డి, జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రవి ప్రసా ద్‌రెడ్డి, రాజశేఖర్‌నాయుడు, దబ్బర శ్రీనివాసులునాయుడు, జూటూరు ఎం పిటిసి అనిల్‌కుమార్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

# కన్నుల పండువగా లంకాదహన మహోత్సవం

## - ప్రత్యేక పూజల్లో పీఠాధిపతి శ్రీ చెన్నబసవరాజేంద్ర మహాస్వామి - లంకాదహనాన్ని ప్రారంభించి ఉత్తరాధికారి శ్రీ కరిబసవరాజేంద్రస్వామి - వేలాది మంది భక్తులతో కిక్కిరిసిన గవిమఠం ఆవరణం - అశ్వవాహనంపై విహరించిన శ్రీ చంద్రమౌళీశ్వరుడు - కనువిందు చేసిన ఆకాశంలో బాణా సంచా రంగుల హరివిల్లులు

ఉరవకొండ, మార్చి 2 ప్రభాతవార్త

ఉరవకొండ పట్ట ణంలోని ప్రసిద్ధ గవి మఠ సంస్థానంలో వెలసిన శ్రీ చంద్ర మౌ ళీశ్వరస్వామి బ్ర హ్మో త్సవాలలో భాగంగా శ్రీ శుభకృత్ నామ సంవ త్సరం పాల్గు ణ మాసం దశమి గురువారం రాత్రి లంకా దహన మ హోత్సవ కార్య క్రమం కన్నుల పం డువగా జరిగింది. శ్రీ చంద్రమౌళీశ్వరస్వామి వారి ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలం కరించి అశ్వవాహనంపై కొలువు దీర్చిన అనంతరం గవి మఠం పీఠాధిపతి జగద్గురు శ్రీ చెన్నబసవ రాజేంద్ర మహాస్వామి ప్రత్యేక పూజలు చేశారు. మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ గజలక్ష్మి ముందు నడుస్తుండగా మఠానికి ఎదు రుగా వున్న ఎదురు బసవన్న గుడి వరకు ఊరేగింపు నిర్వహించి లంకా దహన ప్రదేశానికి చేర్చారు. ఉత్తరాధికారి శ్రీ కరిబసవరాజేంద్ర స్వామి ఆదోని చౌకీ మఠం శ్రీ కళ్యాణస్వామి, సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మలతో కలిసి లంకాదహన మహోత్సవ కార్యక్ర మాన్ని బాణాసంచా వెలిగించి లాంఛ నంగా ప్రారంభించారు. రాత్రి 8 గంటల సమయంలో ప్రారంభమైన లంకాద హన కార్యక్రమం దాదాపు గంటపాటు నేత్ర పర్వంగా కొనసా గింది. వివిధ రకాల బాణాసంచాను భక్తుల, వీక్షకుల కేరిం తలు, హర్షధ్వానాల నడుమ పేల్చారు. కళ్లు మిరుమిట్లుగొలిపే కాంతులతో ఆకాశంలో బాణా సంచా పేలుళ్ల తో రంగు రంగుల హరివిల్లులు ఏర్పడగా వాటిని తిలకించిన భక్తులు మంత్ర ముగ్ధులయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగ కుండా సీఐ బి.శేఖర్, ఎస్ఐలు టి.పి.వెంకటస్వామి, సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహి ంచారు. అగ్ని మాపకశాఖ అధికారి భీమ లింగయ్య సిబ్బందితో అగ్నిమాపక వాహనాన్ని సిద్ధంగా ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వన్నూరుస్వామి, ఏజెంట్ పి.రా జన్నగౌడ్, అర్చకులు విరుపాక్షి స్వామి, మఠం సిబ్బంది నారాయణ స్వామి, శంకర్, మధు, గోపి, వెంకటేష్, కరిబసి, రఘు పాల్గొన్నారు.



శ్రీ చంద్రమౌళీశ్వరునికి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పీఠాధిపతి శ్రీ చెన్నబసవరాజేంద్రస్వామి



లంకాదహన కార్యక్రమాన్ని ప్రారంభి స్తున్న ఉత్తరాధికారి శ్రీ కరిబస వరా జేంద్ర మహాస్వామి. చిత్రంలో శ్రీ కళ్యాణిస్వామి, సహాయ కమీషనర్ కె.చిట్టెమ్మ



అశ్వ వాహనోత్సవం కొనసాగుతున్న దృశ్యం







కళ్లు మిరమిట్లు గొల్పేలా సాగిన బాణాసంచా పేలుళ్ల దృశ్యాలు

# షాదీఖానా నూతన కమిటీ ఏర్పాటు

## - ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కమిటీ సభ్యులు

కొత్తచెరువు, మార్చి 02, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువులోని షాదీఖానా అభివృద్ధికి నూతన కమిటీని ప్రభుత్వం ప్రకటిం చింది. ఈ మేరకు ఆ కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నివాసంలో ఎమ్మె ల్యేను కలుసుకొని శాలువతో సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు.

షాదీఖానా కమిటీ అధ్యక్షులు కోల్‌కార్ జాకీర్ హుసేన్, ఉపాధ్యక్షులుగా బి.తయ్యుబ్ ఖాన్, సెక్రెటరీగా ఎం.ఆరీష్ అహ్మద్, ట్రెజరర్‌గా షేక్ బాబా ఫక్రోద్దీన్, కమిటీ మెంబర్లుగా బాబాఫక్రొద్దీన్, అసదుల్లా, అయ్యుబ్‌ఖాన్, జిలాన్‌ఖాన్, దూదేకుల నూర్‌బాషా, బి.జబి వుల్లా, టి.అమీర్‌లను నియమిస్తూ వక్ఫ్ బోర్డును ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు కోల్‌కార్ జాకీర్ హుసేన్ మాట్లాడుతూ, గత 25 సం వత్సరాలుగా నిరుయోగంగా ఉన్న షాదీఖానా అభివృద్ధికి ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి కృషితో ప్రభుత్వం రూ.35 లక్షలు వక్ఫబోర్డు నిధులు కేటాయించడం ఆనం దంగా ఉందన్నారు. కమిటీ సభ్యులు సహకారంతో షాదీ ఖానా అభివృద్ధికి తమ శక్తివం చన లేకుండా కృషి చేస్తామని తెలియజేశారు.



నూతన కమిటీ సభ్యులను అభినం దిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

# నరేంద్ర మోదీ నాయకత్వంపై దేశ ప్రజలకు విశ్వాసం పెరుగుతోంది

## - విజయోత్సవ వేడుకల్లో బిజెపి జిల్లా అధ్యక్షులు

అనంతపురం సిటీ, మార్చి 2 ప్రభాతవార్త

భారత ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధితో మోదీ నాయకత్వం పట్ల దేశ ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతోందని బిజెపి జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు పేర్కొన్నారు. త్రిపుర, నాగాలాండ్ రాష్ట్రాలలో బిజెపి భారీ మెజార్టీతో గెలుపొందిన సంద ర్భాన్ని పురస్కరించుకుని నగరంలో బిజెపి నాయకులు జిల్లా పార్టీ కార్యా లయం వద్ద విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. బిజెపి యువ మో ర్చ జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి ఆధ్వర ంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు పాల్గొని ఈశాన్య రాష్ట్రాల గెలుపు మరో మారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ఏర్పాటుకు నాందిగా నిలుస్తోందన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో కూడా బిజెపి అధికారం చేప డుతుందని ఆయన ధీమా వ్య క్తం చేశారు. కార్యక్రమంలో దేవి రెడ్డి లక్ష్మిదే వమ్మ, నాయకులు చంద్రశేఖర్, శాంతకుమార్, అం జిబాబు, విశాలరెడ్డి, చిన్ని, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు రంజిత్ చౌహాన్, మండల అ ధ్యక్షులు శ్యామ్ సుందర్, చైతన్య, గౌడ్, రాజేష్, కాటమయ్య, రామేగౌడ్ తదిత రులుపాల్గొన్నారు.



సంబరాలలో బిజెపి నేతలు

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టండి

( మొదటి పేజీ తరువాయి ) స్థానిక జడ్పిటిసి చైర్మన్ దృష్టికి తీసుకురాగా విచారించి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని చైర్మన్ ఆదేశించారు. అదే విధంగా గోరంట్లమండలం విస్తీర్ణంలో పెద్దదని, రెగ్యులర్ ఎంఈఓ లేక పోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, రెగ్యులర్ ఎంఈఓని నియ మించేలా ఊడాలని స్తానిక జడ్పిటిసి జయరామ్‌నాయక్ చైర్మన్ దృష్టికి తీసుకురాగా సమస్యను పరిష్కరించాలని విద్యాశాఖ అధికారులకు ఆమె సూచించారు. అదే విధంగా మండల స్థాయి సమావేశాలకు అధికారుల హాజరు తక్కువగా ఉంటోందని పలువురు జడ్పిటిసిలు చైర్మన్ దృష్టికి తసీఉకురాగా అన్ని శాఖల అధికారులు మండల స్థాయి సమావేశాలకు హాజర య్యేలా జిల్లా స్థాయి అధికారులు ఆదేశాలు ఇవ్వాలని జడ్పి చైర్మన్ ఆదేశిం చారు. అలాగే అంబులెన్స్‌లు మారుమూల ప్రాంతాలకు సరిగా అందు బాటులో ఉండక పోవడం వల్ల వద్యై సేవలు సరిగా అందడం లేదని, సుదూ రప్రాంతల మండలాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, కండిషన్ ఉన్న వాహనాలను ఆ ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బందికి జడ్పి చైర్మన్ సూచించారు. సమావేశంలో జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డితోపాటు పలు వురు జడ్పిటిసిలు, పలు శాఖల అధికారులు హాజరయ్యారు. అదే విధంగా వైస్ చైర్మన్ నాగరత్నమ్మ అధ్యక్షతన సాంఘీక సంక్షేమం, హసీనాబాను అధ్యక్షతన మహిళా శిషు సంక్షేమం, స్థాయి సంఘం సమావేశాన్ని డిప్యూటీ సీఈఓ సూర్యనారాయణ ఆధ్వర్యంలో అదనపు సమావేశ మందిరంలో నిర్వ హుంచగా పలు అంశాలపై సభ్యులు తీసుకొచ్చిన సమస్యలను త్వరిత గతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు వారు సూచించారు.

# జిల్లాలో అపరూప జీవ, ప్రకృతి సంపదకు సంరక్షణ అత్యావశ్యకం

## - 22వ జిల్లా కన్నడ సాహిత్య సమ్మేళనంలో పరిసర నిపుణుడు సమద్‌కొట్టూరు

బళ్లారి, మార్చి02, ప్రభాతవార్త ; బళ్లారి జిల్లాలో అపు రూపమైన జీవ సంపదతో పాటు ఔషధగుణం కలిగిన ఎన్నో వృక్షజాతులు ఉన్నాయని, ఆధునికత పేరిట వాటి మనుగడకు ప్రమాదం ఉన్న దని, వాటిని సంరక్షణ అత్యావశ్యకమని ప్రముఖ పరిసర నిపుణుడు సమద్‌కొట్టూరు తెలిపారు. నగరంలో గురువారంనాడు రాఘవ కళా మందిరంలో జరిగిన 22వ జిల్లా కన్నడ సాహిత్య సమ్మేళనంలో చేపట్టిన అఖండ బళ్లారి జిల్లా ప్రముఖ సమస్యల గురించి జరిగిన 4వ చర్చాగోష్టిలో బళ్లారి జిల్లా జీవవైవిధ్యత సంరక్షణ సవాళ్ల గురించి మాట్లాడారు. జిల్లాలో దేశంలోనే అతి తక్కువ సంఖ్యలో అంతరి ంచిపోయే గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ (బట్టమేక పక్షి), నీటి కుక్కలు, సక్యాడ్ మొక్కలు ఉన్నాయని, గనుల తవ్వకాలు, ఇతర త్రా కార్యకలాపాల కారణంగా వాటి మనుగడకు ప్రమాదం పొంచి ఉన్నదని, వాటిని సంరక్షణ చేసేందుకు ప్రజలు, జిల్లా యంత్రాంగం శ్రద్ధ వహించాలని తెలిపారు. తుం గభద్ర రైతుసంఘం అధ్యక్షుడు దరూరు పురుషోత్తంగౌడ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం, నీరావరికి సంబంధించి అనేక సమస్యలు ఉన్నాయని, వాటి గురించి ప్రజాప్రతినిధులు దృష్టి సారిం చాలని చట్టసభల్లో పెండింగ్‌లో ఉన్న తుంగభద్ర నీటి ప్రాజెక్టుల ఆచరణలోకి తీసుకొచ్చేందుకు శ్రమించాలని పేర్కొన్నారు. హడగళికి చెందిన డా.ఎస్ఎస్ పాటిల్ సమ్మేళనంకు అధ్యక్షత వహించారు. జిల్లా వ్యవసాయం గురించి చాగనూరు మల్లికార్జునరెడ్డి, పరిశ్ర మల గురించి సోమశేఖర్‌గౌడ మాట్లా డారు. కార్మిక నాయకుడు జె.సత్య బాబు, టీజీ విఠల్, వీరేష్‌ద మ్మూరు, వినయ్ కుమార్ తదితరులు పాల్గొ న్నారు. సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ధనకా యుఅవర దొడ్డాట (పశుకాపరుల బయలు నాటకం) జరగగా, స్థానిక కళాకారులు ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించి ప్రేక్షకు ల్ని రంజింప జేశారు. కళా కారులు, పాత్రికేయులు ఎన్.వీరభద్రగౌడ, హంద్యాళ్ పురుషోత్తంల అభినయం ఆకట్టుకుంది.



ప్రసంగిస్తున్న పరిసర నిపుణులు సమద్‌కొట్టూరు



నాటక ప్రదర్శన దృశ్యం